ప్రజాజ్యోతి
ఆదిలాబాద్
మంచిర్యాల-కుమరం భీం-నిర్మల్
గురువారం 11 సెప్టెంబర్ 2025 పేజీలు 14

# చెంచాలకు చర వాహిణిలో హాస్టల్ వార్డెన్ మళ్ళీ దొరకని సారు

- మళ్ళీ హాస్టల్ స్థిగతులను తెలుపని సారు
- శిథిలావస్థకు చేరిన భవనంలో విద్యార్థులు బిక్కుబిక్కుమంటూ
- విద్యార్థుల పరిస్థితులు తెలుసు కునేందుకు మీడియా కు అందుబాటులో లేని వార్డెన్
- శిథిలావస్థకు చేరిన బిసి, ఎస్సీ బాలురు సంక్షేమ వసతి గృహం చరవాణిలో నిర్లక్ష్యంగా వార్డెన్ మధుకర్
- అనే శీర్షిక కు వార్డెన్ చెంచాలకు చర వాహిణిలో హాస్టల్ వార్డెన్ మళ్ళీ దొరకని సారు
- అక్కడి విద్యార్థులు శీర్షికకు హర్షం
- చాలా బాగా వేశారు సారు మా హాస్టల్ పరిస్థితులను ప్రజాజ్యోతితో హాస్టల్ విద్యార్థులు





**ఆసిఫాబాద్, సెప్టెంబర్ 10 (ప్రజాజ్యోతి):**శిథిలావస్థకు చేరిన బిసి, ఎస్సీ బాలురు సంక్షేమ వసతి గృహం చరవాణిలో నిర్లక్ష్యంగా వార్డెన్ మధుకర్ అని ప్రజాజ్యోతి తో కథనం రాగ వార్డెన్ సంబంధిత మీడియా ప్రతినిధికి అందుబాటులో రాక మధ్యవర్తిత్వం వహిస్తున్న చంచాలకు చర వాహిణిలో హాస్టల్ వార్డెన్ మళ్ళీ దొరకని సారు అని ఆరోపణలు వినిపిస్తున్నాయి.శీర్షిక అనంతరం ప్రజాజ్యోతి దినపత్రికను శిథిలావస్థలో ఉంటున్న విద్యార్థులు తమ పరిస్థితులను చూసుకుని చదువుకుని ఆనందాన్ని వ్యక్తం చేశారు. చాలా బాగా రాశారని మా పరిస్థితులను ప్రజాజ్యోతి పత్రిక

2 లో

# విద్యార్థులను వెంటాడుతున్న నీటి గండం








## నీటి కష్టాలతో ఇబ్బందులు పడుతున్నాం సారు
## మా పాఠశాలలో ఒక బోరు వేయించండి:విద్యార్థులు
## మీషన్ భగీరథ నీళ్లు సరఫరా కావడం లేదు
## ఇంటి నుంచి తెచ్చుకున్న నీళ్లు చాలడం లేదు'

ఆసిఫాబాద్, సెప్టెంబర్ 10 (ప్రజాజ్యోతి):కొమురంభీం ఆసిఫాబాద్ జిల్లాలో నేటికి మారని కొన్ని పాఠశాలలో తీరని పరిస్థితులు నెలకొన్నాయి.అనేక సమస్యలతో విద్యార్థులు దినదినమును గండంగా చదువుతున్నట్లు తెలుస్తోంది. ఆసిఫాబాద్ మండలం ఎల్లారం ప్రాథమికోన్నత పాఠశాలలో నీటి కష్టాలతో తీవ్రస్థాయిలో విద్యార్థులు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారు. మధ్యాహ్నం భోజనం చేసిన తర్వాత ప్లేటు కడుక్కునేందుకు తాగేందుకు నీళ్లు లేక కష్టాలు పడుతున్నామని

2 లో

# బిజెపి రాష్ట్ర కార్యవర్గం లో ఆ దిలాబాద్ జిల్లాకు మొండి చే యి

## అసంతృప్తితో రగిలి పోతున్న నాయకులు
## ఇంకా తమను గర్తించేది ఎప్పు డూ అని సూటి ప్రశ్న

**ఆదిలాబాద్ బ్యూరో, సెప్టెంబర్ 10, (ప్రజా జ్యోతి)** భారతీయ జనతా పార్టీ ఇటీ వల ప్రకటించిన రాష్ట్ర కమిటీ లో బిజెపి జిల్లా నేతలకు అధి ష్టానం మొండి చేయి చూపిం ది. నూతన అధ్యక్షుడు రామ చంద్రరావు ఇటీవల రాష్ట్ర కా ర్యవర్గాన్ని ప్రకటించారు. ఈ కమిటీలో పక్క జిల్లాలైన నిజా మాబాద్, కరీంనగర్, జిల్లాలకు పెద్దపీట వేసినప్పటికీ ఉమ్మడి ఆదిలాబాద్ జిల్లాకు మాత్రం మొండి చేయి చూపారు. దీం తో సీనియర్ పార్టీ నాయకులు తీవ్ర అసంతృప్తిని వోలకబోస్తు న్నారు. అసంతృప్తితో లోలోన రగిలిపోతున్నారు. తమను గు ర్తించేది ఇంకెప్పుడు అని సూటి గా ప్రశ్నిస్తున్నారు. కనీసం నా మినేటెడ్

2 లో



# నిర్మాణ పనులు మరింత వేగవంతం చేయాలి

**మంచిర్యాల ప్రతినిధి సెప్టెంబర్ 10 ప్రజా జ్యోతి:**ప్రభుత్వం జిల్లా కేంద్రంలోని కాలేజ్ రోడ్డులో చేపట్టిన ప్రభుత్వ ఆసుపత్రి నిర్మాణం, హాజీపూర్ మండలం గుడిపేట లో చేపట్టిన ప్రభుత్వ వైద్య కళాశాల భవన నిర్మాణ పనులను మరింత వేగవంతం చేసి త్వరగా పూర్తి చేసే విధంగా చర్యలు తీసుకోవాలని జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్ అన్నారు. బుధవారం మంచిర్యాల పట్టణంలోని కాలేజ్ రోడ్డులో గల ప్రభుత్వ ఆసుపత్రి భవన నిర్మాణ పనులు, హాజీపూర్ మండలం గుడిపేటలో నిర్మితమవుతున్న ప్రభుత్వ వైద్య కళాశాల భవన నిర్మాణ పనులను పరిశీలించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ జిల్లాలోని ప్రజలకు మరింత వేగవంతమైన వైద్య సేవలను అందించేందుకు జిల్లా కేంద్రంలో ప్రభుత్వాసుపత్రి నిర్మాణం చేపట్టడం

2 లో

# చెంచాలకు చర వాహిణిలో హాస్టల్ వార్డెన్ మళ్ళీ దొరకని సారు

- మొదటి పేజి తరువాయి

అధికారులకు చేరవేయడంలో మాకు కష్టాలు పోతాయని భావించారు. భవనం స్థిగతులను చెప్పుకుందామంటే తమను భయభ్రాంతులకు గురిచేస్తారని ఆరోపిస్తున్నారు. బుధవారం హాస్టల్ వార్డెన్ కోసమని పిల్లల, భవనం ఇతర సమాచారం కోసం సంబంధించిన మీడియా పాత్రికేయుడికి అందుబాటులో రావడం మానేసి ఇతరులకు చెంచాలు చేస్తున్నట్లు పుకార్లు గుప్పుమంటున్నాయి. దీనిపై ఉన్నతాధికారులు విచారణకు ఆదేశించాలని పలువురు కోరుతున్నారు. శిథిలావస్థకు చేరిన భవనంలో ఉంటున్న విధ్యర్డులను కాపాడాల్సిన బాధ్యత అధికారులపై ఎంతైనా ఉందని తెలుస్తుంది. శీర్షికలో ఇలా వాంకిడి మండల కేంద్రంలోని బిసి, ఎస్సీ బాలురు సంక్షేమ వసతి గృహం శిథిలావస్థకు చేరుకుంది. దీంతో అందులో ఉంటున్న విద్యార్థులు బిక్కుబిక్కుమంటూ ఉంటున్నారని తల్లిదండ్రులు తల్లడిల్లు తున్నారు. దీనిపై బిసి కి సంబంధించిన వార్డెన్ ను చరవాణిలో హాస్టల్ స్థితిగతులను వివరాలకై ఫోన్లు చేస్తే ఆయన ఫోన్లకు నిర్లక్ష్యంగా వ్యవహరిస్తున్నారని పలువురు ఆరోపిస్తున్నారు. మంగళవారం ప్రజాజ్యోతి ఆయన నంబరు కు ఫోన్లు చేసిన ఫలితం లేకుండా పోయింది. హాస్టల్ ని షిఫ్ట్ చేస్తున్నామని వార్డెన్ కొంతమందికి ఊరికే చెబుతూ కాలయాపన చేస్తూ పిల్లలను అందులోనే ఉంచుతూ హాస్టల్ పరిస్థితులను ఉన్నతాధికారులకు చేరవేయడంలో సైతం నిర్లక్ష్యంగా ఉన్నారా అనేది తెలుయాల్సి ఉంది. 1985 లో ప్రారంభించిన భవనం ప్రస్తుతం అది కూలడానికి సిద్ధంగా ఉందని స్థానికులు చెబుతున్నారు. అయినా ఈ భవనంలో విద్యార్థులకు వసతి కల్పిస్తున్నారు. అంటే గమనార్హం. బీసీ హాస్టల్ నిర్వహణకు ప్రత్యేకించి భవనం ఉన్నప్పటికీ అది శిథిలం కావడంతో ఎస్సీ భవనంలో కొనసాగిస్తున్నారు. మరుగుదొడ్లు అధ్వానంగా ఉన్నట్లు తెలుస్తోంది. ఇది అక్కడి విద్యార్థులను చెప్పకుండా వార్డెన్ భయపెడుతున్నట్లు సమాచారం. ఈ పరిస్థితి కొన్నేళ్లుగా ఉన్నప్పటికీ కొత్త భవన నిర్మాణానికి ప్రభుత్వం నుంచి ఎలాంటి నిధులు మంజూరు కావడం లేదు. భవనం వర్షాలకు ఊరుస్తుండటంతో స్లాబ్ పై అప్పట్లో బేరింగ్ కోట్ వేశారు. అది కాస్తా కిందికి వంగి లోపలి నుంచిపై పెచ్చులూడుతోందన్నారు. దీనిపై కనీసం మీడియా కు వివరాలు హాస్టల్ భవనం స్థితిగతులను చెప్పడానికి ఆయనకు తీరిక లేకుండా ఉన్నారా అనేది వెలుగులో కి రావాల్సి ఉంది మంగళవారం హాస్టల్ భవనము మీడియా పాత్రికేయులు వెళ్తే తాళం వేసి ఉండే... తినడానికి ఏదైనా పని మీద వెళ్ళాడేమో అని ఆయన ఫోన్ నంబర్ కనుక్కోని ఫోన్లు చేసిన చివరికి ఆ శిథిలావస్థకు చేరిన భవనం, విద్యార్థుల ఉంటున్న వివరాలు ఇచ్చే వారు దిక్కు లేకుండా మారింది.. మరిన్ని వివరాలు తెలియాల్సి ఉందని వచ్చిన కథనానికి విద్యార్థులు సంతోషాన్ని వ్యక్త పరిచారు. తమ కథనాన్ని పత్రికలో చదువుతూ పత్రికకు ధన్యవాదాలు తెలిపారు. మరి హాస్టల్ వార్డెన్ అందుబాటులో వస్తారో రారో అనేది అంతుచిక్కని రహస్యం తెలియాల్సి ఉంది.

## ఆస్ట్రానమీ ల్యాబ్ ద్వారా విద్యార్థులకు ఖగోళ పరిజ్ఞానం అందుతుంది





నిర్మల్ జిల్లా ప్రతినిధి ,సెప్టెంబర్ 10 ,( ప్రజాజ్యోతి ).నిర్మల్ జిల్లా లోని సోన్ మండలకేంద్రలోని ప్రభుత్వ జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో ఏర్పాటు చేసిన ఆస్ట్రానమీ ల్యాబ్ ను రాష్ట్ర ప్రొహిబిషన్, ఎక్సైజ్ శాఖల మంత్రి, జిల్లా ఇన్‌చార్జి మంత్రి జూపల్లి కృష్ణారావు బుధవారం సాయంత్రం సందర్శించారు. ల్యాబ్‌లో విద్యార్థులకు అంతరిక్షంపై అవగాహన కలిగించేలా ఏర్పాటు చేసిన పరికరాలు, నమూనాలను మంత్రి, జిల్లా కలెక్టర్ అభిలాష అభినవ్ తో కలిసి పరిశీలించారు. ఈ సందర్భంగా విద్యార్థులను ప్రశ్నలతో పరీక్షిస్తూ, వారు చూపిన పరిజ్ఞానాన్ని అభినందించారు. ఇలాంటి ల్యాబ్‌లు జిల్లాలో విద్యార్థుల శాస్త్రీయ దృష్టి విస్తరించడానికి తోడ్పడతాయని, భవిష్యత్తులో మరింత మంది విద్యార్థులు ఖగోళ శాస్త్రం వైపు ఆకర్షితులవుతారని మంత్రి అన్నారు. అనంతరం గ్రామ శివారులోని వరి, పత్తి పంట పొలాలను మంత్రి పరిశీలించారు. ఇటీవలి భారీ వర్షాలకు నష్టం జరిగిన పంటలను పరిశీలించిన అనంతరం రైతులతో మాట్లాడారు. రైతులు ఎలాంటి ఆందోళన చెందాల్సిన అవసరం లేదని, పంట నష్టపోయిన ప్రతి ఒక్కరికీ ప్రభుత్వం నష్టపరిహారం అందిస్తుందని మంత్రి భరోసా ఇచ్చారు. ఈ కార్యక్రమంలో స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ ఫైజాన్ అహ్మద్, భైంసా సబ్ కలెక్టర్ అజ్మీరా సంకేత్ కుమార్, ఆర్డీవో రత్నకళ్యాణి, డీఈవో భోజన్న, ఇతర అధికారులు, సిబ్బంది పాల్గొన్నారు.

## మత్స్య కారులు చేపలు పట్టే పరికరాలను సద్వినియోగం చేసుకోవాలి

కొమురం భీం జిల్లా ప్రతినిధి సెప్టెంబర్ 10 ప్రజాజ్యోతి

కొమురం భీం జిల్లాలోనిమత్స్యకారులు చేపలు పట్టే పరికరాలను సద్వినియోగం చేసుకోవాలని కొమరం భీమ్ జిల్లా కలెక్టర్ వెంకటేష్ ధోత్రే అన్నారు జిల్లాలోని ఆసిఫాబాద్ మండల అడ గ్రామంలో మత్స్యశాఖ ఆధ్వర్యంలో విజయ వాహిని చారిటబుల్ ఫౌండేషన్, టాటా ట్రస్ట్ సౌజన్యంతో మత్స్యకారులకు బోటు, వలలు, టార్చ్ లైట్ లు, ఇతర పరికరాలను పంపిణీ చేశారు. సందర్భంగా కొమురం భీం జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ మత్స్యకారులకు అందిస్తున్న ఐరన్, ధర్మకోల్, ప్లాస్టిక్ బోట్లు, వలలు, టార్చ్ లైట్ లను సద్వినియోగం చేసుకోవాలని తెలిపారు. విజయ వాహిని,




చారిటబుల్ ఫౌండేషన్, టాటా ట్రస్ట్ వారు చేపలు పట్టే వారికి అత్యాధునిక పరికరాలు అందజేయడం చాలా సంతోషంగా ఉందని తెలిపారు. ఈ పరికరాలను మత్స్యకారుల కుటుంబాలు సద్వినియోగం చేసుకొని ఆర్థికంగా ఎదగాలని తెలిపారు. జిల్లా యంత్రాంగం మత్స్యకార కుటుంబాలకు ఎల్లప్పుడూ తోడుగా ఉంటుందని తెలిపారు. ప్రభుత్వం ఇందిరమ్మ మహిళా శక్తి పథకం క్రింద వివిధ వ్యాపారాలు నిర్వహించేందుకు ప్రోత్సహించడం జరుగుతుందని, చేపలు పట్టి మార్కెట్ కు తరలించేంత వరకు స్టోరేజ్ కొరకు యంత్రాలు అందించడం జరిగిందని తెలిపారు. నూతన పద్ధతిలో చేపల వేట నిర్వహించాలని తెలిపారు. అనంతరం పత్తి సాగులో మేలైన యాజమాన్య పద్ధతుల సంబంధిత గోడ ప్రతులను ఆవిష్కరించారు

కార్యక్రమంలో జిల్లా మత్స్యశాఖ అధికారి సాంబశివరావు, విజయ వాహిని చారిటబుల్ ఫౌండేషన్ సి. ఈ. ఓ సంబంధిత అధికారులు తదితరులు పాల్గొన్నారు

## నిర్మాణ పనులు మరింత వేగవంతం చేయాలి

- మొదటి పేజి తరువాయి



జరుగుతుందని తెలిపారు. ప్రజల సౌకర్యార్థం ఆధునిక వైద్య పరికరాలు ఏర్పాటు చేసి జిల్లా ప్రజలకు మెరుగైన వైద్య సేవలు అందించడం కోసం ఆసుపత్రి నిర్మాణం చేపట్టడం జరిగిందని తెలిపారు. వైద్యులు, సిబ్బంది సంఖ్యను పెంపొందించేందుకు ప్రభుత్వ ఆసుపత్రి, ప్రభుత్వ వైద్య కళాశాలను ఏర్పాటు చేసేందుకు 216 కోట్ల రూపాయల నిధులతో నిర్మాణం చేపట్టడం జరుగుతుందని తెలిపారు. ఈ క్రమంలో భవన నిర్మాణ పనులను త్వరితగతిన పూర్తి చేసే విధంగా అధికారులు సమన్వయంతో కృషి చేయాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో రోడ్డు భవనాల శాఖ అసిస్టెంట్ ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్ అనూష, సంబంధిత అధికారులు తదితరులు పాల్గొన్నారు.

## విద్యార్థులను వెంటాడుతున్న నీటి గండం

- మొదటి పేజి తరువాయి

ఆ చిన్నారి విధ్యర్డులు ఆవేదన వింటుంటే గుండె తరుక్కు పోతుంది. మాకు నీటి కష్టాలు ఉన్నాయి సారు. ఇంటి నుంచి బాటిల్లో తెచ్చుకున్న నీళ్లు తాగుతున్నామని అవి సరిపోవడలేదని ఆవేదన వ్యక్తంచేశారు. ఇంటి నుంచి తెచ్చుకున్న నీళ్లే తమకు దిక్కని చెబుతున్నారు. మీషన్ భగీరథ నీళ్లు అందడం రావడం లేదని ఆరోపించారు. పాఠశాలలో తమకు బోరు వేయించాలని ప్రాధేయపడవలసిన పరిస్థితి ఆ విధ్యర్డులకు రావడం బాధాకరమని స్థానికులు తెలిపారు. చదువుకోవాల్సిన వయసులో ఈ పాటి తమ సమస్యలను చెప్పుకొనే స్థితిలో వారు ఉండటం అనేది హృదయాలను కదిలిస్తున్న సన్నివేశం. చెప్పకనే చెబుతోంది. ఇప్పటికైనా ఉన్నతాధికారులు స్పందించి సమస్యను పరిష్కరించి,విధ్యర్డులకు తాగునీటి ఇబ్బందులు లేకుండా చూడాలని విద్యార్థులు, తల్లితండ్రులు, పలువురు కోరుతున్నారు.

## బిజెపి రాష్ట్ర కార్యవర్గం లో ఆ దిలాబాద్ జిల్లాకు మొండి చే యి

పదవులలో అవకా శం కల్పించక పోయినా పార్టీ పద వులైన ఇస్తారేమోనని ఎ దు రుచూస్తున్నప్పటికీ అనేక మంది సీనియర్లు నిరాశ నిస్పృ హాలతో కొట్టు మిట్టాడుతున్నా రు. ఇటు పార్టీ పదవులు లేవు అటు నామినేటెడ్ పదవులు లేవు అంటూ తీవ్ర అసంతృప్తి ని వెళ్ల గక్కుతున్నారు. తెలం గాణ రాష్ట్ర బీజేపీ నూతన అ ధ్యక్షుడిగా ఎన్నికైన రామచం ద్రరావు కార్యవర్గంలో తమకు అవకాశం లభిస్తుందని, ఇంత కాలం ఎదురు చూశారు. చివ రికి మిగిలింది వారికి మొండి చేయి మాత్రమే. అన్ని పార్టీల లో సీనియర్లకు పుష్కలమైన అవకాశాలు కల్పిస్తున్నప్పటికీ బీజేపీలో మాత్రం తమను ఏ మాత్రం గుర్తించడం లేదని, కష్ట కాలంలో సైతం పార్టీని నిలబెట్ట గలిగామని అయినప్పటికీ త మకు ఏమాత్రం గుర్తింపు నివ్వ డం లేదని సీనియర్ నేతలు త మ ఆవేదనను వ్యక్త పరు స్తు న్నారు. ఇటీవలే ఇతర పార్టీల నుంచి వలస వచ్చిన వారికి మాత్రం పార్టీలో పెద్దపీట వేస్తు న్నారని కానీ పార్టీలో కాళ్లు అరి గే లా తిరిగి పార్టీని మరింత ప టిష్టపరిచి కష్టపడే వారిని మా త్రం పట్టించుకోవడంలేదని వా పోయారు. పార్టీ అధిష్టానం ఏ మాత్రం గుర్తించడం లేదని అ సంతృప్తి వ్యక్తం చేస్తున్న వారు కొందరు సీనియర్ లు గత కొం త కాలంగా పార్టీ కి దూరంగా, అంటీ అంట నట్లు ఉంటున్నా రు. గత అసెంబ్లీ, పార్లమెంట్ ఎన్నికల్లో అభ్యర్థుల గెలుపు కో సం విశేషాంగా కృషి చేశామని, అయినప్పటికీ తమకు ఏ మా త్రం గుర్తింపు ఇవ్వకుండా, గత ఎన్నికల్లో పార్టీ అభ్యర్థులకు వ్యతిరేకంగా పని చేసి, పార్టీని, నేతలను దూషించిన వారు తి రిగి బిజెపిలో వారి స్వప్రయోజ నాల కోసం చేరిన వారికి పెద్ద పీట వేస్తూ అందలం ఎక్కిస్తు న్నారని వాపోతున్నారు. ఇప్ప టి కైనా పార్టీ కోసం కష్ట పడేవా రికి పార్టీ లో ప్రాధాన్యత ను ఇవ్వాలని సీనియర్ నేతలు కోరుతున్నారు.

## ప్రత్యక్ష ప్రజా సేవకులు రియల్ హీరోస్ పోలీస్



**నిర్మల్, సెప్టెంబర్ 10, ప్రజాజ్యోతి:** నిర్మల్ జిల్లా కేంద్రంలో ఈ రోజు స్థానిక పట్టణ పోలీస్ స్టేషన్ లో రాజ్యాంగ పరిరక్షణ వేదిక రాష్ట్ర కార్యదర్శి డా. శ్రీనివాస్ నూనెల ఆచార్య ఆధ్వర్యంలో నిర్మల్ పట్టణ పోలీసులు సి ఐ ప్రవీణ్ కుమార్. ఎస్ ఐ లు గంగాధర్, సంజీవ్ కుమార్, అజయ్ శ్రావణి గార్లకు ఘనంగా సన్మానించడం, స్వీట్లు పంపిణీ చేయడం జరిగింది. శ్రీనివాస్ ఆచార్య మాట్లాడుతూ గణేష్ మండపాల నుండి నిమజ్జనం వరకు నిరంతరం కర్తవ్య విధి నిర్వహణలో ప్రజాసేవే పరమావధిగా ప్రజల ఆనందం సంతోషమే పరమావధిగా వెలకట్టలేని అలుపెరగని రాత్రింబవళ్లు నిరంతర కృషి అంకుటిత దీక్షతో వారి త్యాగం సహనంతో శాంతి సామరస్యంగా గణేష్ పండగ ఉత్సవాల ముగింపు. అందుకు వారి సేవలను రాజ్యాంగ పరీక్ష వేదిక గుర్తించి సన్మానించడం జరిగింది. ఈ కార్యక్రమంలో రాజ్యాంగ పరిక్షణ వేదిక జిల్లా నాయకులు శ్రీనివాస్ వర్మ కిషన్ రావు రామకృష్ణ నవీన్ కుమార్ గంగాధర్ త్రయంబక్ తదితరులు పాల్గొన్నారు.

## ముఖ్యమంత్రి సహాయ నిధి చెక్కు అందజేత



**లోకేశ్వరం సెప్టెంబర్ 10( ప్రజా జ్యోతి )** పేదలకు ముఖ్యమంత్రి సహాయనిది వరం లాగా ఉందని బిజెపి నాయకులు అన్నారు బుధవారం రోజున అబ్దుల్లాపూర్ గ్రామానికి చెందిన అన్నారం హారిక కు ఆరోగ్యం బాగా లేనందున ముఖ్యమంత్రి సహాయనిధి కింద దరఖాస్తు చేసుకోగా 7000 రూపాయల చెక్కు ఎమ్మెల్యే రామారావు పటేల్ కృషితో ఆర్థిక సాయం పొందడం సంతోషంగా ఉందని బాధితురాలు తండ్రి సాయన్న సంతోషం వ్యక్తం చేశారు

## మండల కేంద్రం లో ఘనంగా వినాయక నిమజ్జన వేడుకలు

**సారంగాపూర్, సెప్టెంబర్ 10 (ప్రజా జ్యోతి)** మండల కేంద్రంలోని వినాయక నిమజ్జన వేడుకలు ఘనంగా నిర్వహించరు. వివిధ గణేష్ మండపాల యూత్ సభ్యులు అన్నదాన కార్యక్రమలు ఏర్పాటు చేశారు.





# జిల్లా పర్యటన లో మంత్రి





## పూల కుండీతో స్వాగతం పలికిన కలెక్టర్

**నిర్మల్, సెప్టెంబర్ 10, ప్రజాజ్యోతి** ఈ రోజు రాష్ట్ర ప్రొహిబిషన్, ఎక్సైజ్, పర్యాటక, సాంస్కృతిక, పురావస్తు శాఖ మంత్రి జూపల్లి కృష్ణారావు బుధవారం జిల్లా పర్యటన సందర్భంగా బాసర గెస్ట్ హౌస్ వద్ద జిల్లా కలెక్టర్ అభిలాష అభినవ్ పూల మొక్క అందించి మంత్రిని ఆత్మీయంగా స్వాగతం పలికారు. ఈ కార్యక్రమం లో భైంసా సబ్ కలెక్టర్ అజ్మీరా సంకేత్ కుమార్, అదనపు ఎస్పీలు రాజేష్ మీనా, ఉపేంద్ర రెడ్డి లు కూడా పూల మొక్కలు అందించి మంత్రిని మర్యాదపూర్వకంగా ఆహ్వానించారు. అనంతరం పోలీసులు మంత్రికి గౌరవ వందనం సమర్పించారు.

## భోజనంలో పురుగులు కస్తూరి గాంధీ బాలికల పాఠశాలలో





**నార్నూర్ సెప్టెంబర్ 10(ప్రజా జ్యోతి)** బుధవారం ఉదయం రెండుసార్లు భోజనం అందించగా భోజనం చేస్తుండగా పురుగులు ఉండడంతో విద్యార్థులు తినలేకపోయారు సబ్ కలెక్టర్ యువరాజు పాఠశాల సందర్శించి విద్యార్థులతో మాట్లాడారు రిజిస్టర్ వంటగదిని పరిశీలించి గోదామును తనిఖీ చేశారు విచారణ చేపట్టి చర్యలు తీసుకుంటామని మాట్లాడుతూ పరిశుభ్రత పాటించాలని విద్యార్థులకు నాణ్యమైనభోజనం అందించాలనిమరుగుదొడ్లు శుభ్రంగా ఉంచాలని జిసిసి డివోఉదయ్ శ్రీ వారానికి ఒకసారిపాఠశాలలో తనిఖీ చేయాలని ఆదేశించారు అయిన వెంట తాసిల్దార్ రాజలింగం మండల విద్యాధికారి పవర్ అనిత ఆదివాసి సంఘాలు తెలుసుకొని మాట్లాడుతూ సరేనా వసతులు లేక విద్యార్థులు ఇబ్బంది పడుతున్నారు అన్నారు ఇప్పటికైనా అధికారులు సందర్శించి నాణ్యమైనభోజనం అందించాలని డిమాండ్ చేశారు జిసిసి డీఈఓ ను సస్పెండ్ చేయాలని కోరారు

## నూతన ప్రభుత్వ ఆసుపత్రి నిర్మాణానికి శంకుస్థాపన



**నిర్మల్, సెప్టెంబర్ 10, ప్రజాజ్యోతి** బాసరలో నూతన ప్రభుత్వ ఆసుపత్రి నిర్మాణానికి రాష్ట్ర ప్రొహిబిషన్, ఎక్సైజ్ శాఖల మంత్రి, జిల్లా ఇన్‌చార్జి మంత్రి జూపల్లి కృష్ణారావు బుధవారం శంకుస్థాపన చేశారు. ఎంపీ గోడం నగేష్, జిల్లా కలెక్టర్ అభిలాష అభినవ్‌తో కలిసి ఆయన కార్యక్రమంలో పాల్గొన్నారు.

సుమారు రూ.5.75 కోట్ల వ్యయంతో 30 పడకల ఆసుపత్రిని నిర్మించనున్నట్టు మంత్రి తెలిపారు. ఆసుపత్రి పూర్తయితే బాసర ప్రాంత ప్రజలకు మెరుగైన వైద్య సేవలు అందుతాయని పేర్కొన్నారు. ప్రజా సంక్షేమానికి ప్రభుత్వం కట్టుబడి ఉందని ఆయన స్పష్టం చేశారు.

ఈ కార్యక్రమంలో భైంసా సబ్ కలెక్టర్ అజ్మీర సంకేత్ కుమార్, డీఎంహెచ్వో రాజేందర్, వ్యవసాయ శాఖ అధికారి అంజి ప్రసాద్‌తో పాటు పలువురు అధికారులు పాల్గొన్నారు.

## మినీ ట్యాంక్ బండ్ లేక్ వ్యూ పాయింట్ ను ప్రారంభించిన మంత్రి జూపల్లి



**నిర్మల్ జిల్లా ప్రతినిధి ,సెప్టెంబర్ 10 ,( ప్రజాజ్యోతి**

నిర్మల్ పట్టణంలోని మినీ ట్యాంక్ బండ్ ప్రాంగణంలో నూతనంగా ఏర్పాటు చేసిన లేక్ వ్యూ పాయింట్ ను బుధవారం సాయంత్రం రాష్ట్ర ప్రొహిబిషన్, ఎక్సైజ్ జూపల్లి కృష్ణారావు, స్థానిక శాసన సభ్యులు ఏలేటి మహేశ్వర్ రెడ్డి, జిల్లా కలెక్టర్ అభిలాష అభినవ్ తో కలిసి రిబ్బన్ కత్తిరించి ప్రారంభించారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ, నిర్మల్ పట్టణ అభివృద్ధికి రాష్ట్ర ప్రభుత్వం కట్టుబడి ఉందని, ప్రజలకు వినోదం, విశ్రాంతి కలిగించేలా లేక్ వ్యూ పాయింట్ ను అందుబాటులోకి తెచ్చినట్లు తెలిపారు. పర్యాటక అభివృద్ధి, పచ్చదనం పెంపు, పట్టణ సుందరీకరణ దిశగా ఇటువంటి ప్రాజెక్టులు కీలకమని అన్నారు. భవిష్యత్తులో మరిన్ని సౌకర్యాలను కల్పించేందుకు ప్రభుత్వం కృషి చేస్తుందని మంత్రి హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ ఫైజాన్ అహ్మద్, మున్సిపల్ కమిషనర్ జగదీశ్వర్ గౌడ్, అధికారులు, తదితరులు, పాల్గొన్నారు.

# బాసర అమ్మవారి సన్నిధిలో మంత్రి





**నిర్మల్, సెప్టెంబర్ 10, ప్రజాజ్యోతి** బాసర శ్రీ జ్ఞాన సరస్వతి అమ్మవారిని రాష్ట్ర ప్రొహిబిషన్, ఎక్సైజ్ శాఖ మంత్రి, జిల్లా ఇన్‌చార్జి మంత్రి జూపల్లి కృష్ణారావు బుధవారం దర్శించుకున్నారు. ఆలయ అర్చకులు వేద మంత్రాల నడుమ పూర్ణకుంభంతో ఆహ్వానించి ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా మంత్రిని ఆలయ అధికారులు శాలువాతో సత్కరించి, అమ్మవారికి పట్టు వస్త్రాలు సమర్పించారు. అనంతరం అమ్మవారి తీర్థ ప్రసాదాలను అందజేశారు. తర్వాత ఆయన మహంకాళి అమ్మవారిని కూడా దర్శించుకున్నారు.

అనంతరం మంత్రి జూపల్లి, జిల్లా కలెక్టర్ అభిలాష అభినవ్ అధికారులతో సమావేశం నిర్వహించి ఆలయ అభివృద్ధిపై సమీక్షించారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ, రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఆధ్వర్యంలో సుమారు రూ.190 కోట్ల వ్యయంతో బాసర ఆలయ మాస్టర్ ప్లాన్ అమలు చేయనున్నట్లు తెలిపారు. దేవాదాయ శాఖ మంత్రి కొండా సురేఖతో చర్చించి బాసర అభివృద్ధికి అవసరమైన చర్యలు తీసుకుంటామని చెప్పారు. బాసరను ప్రధాన పర్యాటక కేంద్రంగా తీర్చిదిద్దే దిశగా ప్రణాళికలు సిద్ధం చేస్తున్నామని పేర్కొన్నారు. రానున్న గోదావరి పుష్కరాల కోసం ఇప్పటికే పకడ్బందీ ప్రణాళికలు సిద్ధం చేస్తున్నట్లు తెలిపారు. పుష్కరాలను విజయవంతంగా నిర్వహించేలా అన్ని శాఖలతో సమన్వయం చేస్తామని మంత్రి స్పష్టం చేశారు. బాసర ఆలయ అభివృద్ధిపై తాను ఎప్పటికప్పుడు పర్యవేక్షణ చేస్తున్నానని వివరించారు.

ఈ కార్యక్రమంలో భైంసా సబ్ కలెక్టర్ అజ్మీరా సంకేత్ కుమార్, ఆలయ ఈవో అంజనా దేవి, ఇతర అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

# పోలీస్ స్టేషన్ కు వచ్చే ఫిర్యా దుదారుల పట్ల బాధ్యతా యు తంగా వ్యవహరించాలి

- మండల పరిధిలో ఎలాంటి అసాంఘిక కార్యకలాపాలకు ఆస్కారం ఉండకూడదు
- రానున్న లోక్ అదాలత్ ను వినియోగించుకుని ఎక్కువ కేసుల రాజీకి కృషి చేయాలి
- పోలీస్ స్టేషన్ రికార్డుల నవీక రణ ఎప్పటికప్పుడు జరగాలి
- రూరల్ పోలీస్ స్టేషన్ ఆకస్మిక తనిఖీ
- జిల్లా ఎస్పీ అఖిల్ మహాజన్





**ఆదిలాబాద్ బ్యూరో, సెప్టెంబర్ 10, (ప్రజా జ్యోతి)** ఆదిలాబాద్ గ్రామీణ మండలం పోలీస్ స్టేషన్ను జిల్లా ఎస్పీ అ ఖిల్ మహాజన్ ఐపిఎస్ బుధ వారం ఉదయం ఆకస్మికంగా తనిఖీ చేసి సిబ్బంది విధులను పరిశీలించారు. మొదటగా స్టేష న్ పరిసరాలను పరిశీలించి ప రిశుభ్రత ఉంచుకోవాలని,పోలీ స్ స్టేషన్ లో ఉన్న వాహనాల కు సంబంధించిన కేసుల వివ రాలను అడిగి తెలుసుకున్నా రు. వాటికి సంబంధించిన సూ చనలు తెలియజేశారు. పోలీస్ స్టేషన్ కు వచ్చే ఫిర్యాదు దారు ల పట్ల గౌరవంగా, బాధ్యతా యుతంగా వ్యవహరిస్తూ వారి సమస్యలకు సత్వర పరిష్కా రం అందించే దిశగా సిబ్బందిని కేటాయించి పరిష్కరించాలని సూచించారు. విపిఓ విధానా న్ని తప్పకుండా అమలు చే యాలని వారంలో రెండుసార్లు గ్రామాలను సందర్శిస్తూ గ్రామా లలో జరుగు అసాంఘిక కార్య కలాపాల పూర్తి సమాచారాన్ని ఎప్పటికప్పుడు తెలుసుకో వాలని సూచించారు. గ్రామీణ మండలం లో ఎలాంటి ఆసాం ఘిక కార్యకలాపాలు జరగకుం డా పటిష్టమైన చర్యలు చేపట్టా లని సూచించారు. సాయంత్రం సమయాలలో డ్రంక్ అండ్ డ్రై వ్ చేస్తున్న నిర్వహిస్తూ వాహ నాల ప్రమాదాలను అరికట్టా లని సూచించారు. పోలీస్ స్టేష న్ రికార్డులను పరిశీలించి ఎ ప్పటికప్పుడు నవీకరిస్తూ ఎ లాంటి పెండెన్సీ లేకుండా ఉం డాలని సూచించారు. జాతీయ లోక్ అదాలత్ ను సద్వినియో గం చేసుకొని రాజీ కుదురుచు కుంటున్న వారిని సంప్రదించి న్యాయబద్ధంగా రాజీ కుదుర్చా లని సూచించారు. పోలీస్ స్టేష న్ రికార్డులను 5 యస్ విధానా న్ని అమలు చేసి ఏర్పాటు చే యాలని సూచించారు. రాత్రి సమయాలలో గస్తీ నిర్వహిస్తూ ఆర్థిక నేరాలను అరికట్టే దిశగా సక్రమంగా విధులు నిర్వహిం చాలని సూచించారు. ఈ కార్య క్రమంలో ఆదిలాబాద్ డిఎస్పీ ఎల్ జీవన్ రెడ్డి, రూరల్ సీఐ కె ఫణిదర్, ఎస్ ఐ వి విష్ణువర్ధన్ సిబ్బంది తదితరులు పాల్గొ న్నారు.







# ఎన్ని ప్రభుత్వాలు మారిన బీ సీల తలరాత మారడం లేదు

## ఐలమ్మ స్ఫూర్తితో పోరాటాలు చేయాలి

## వర్ధంతి కార్యక్రమంలో ఎమ్మె ల్యే పాయల్ శంకర్



**ఆదిలాబాద్ బ్యూరో, సెప్టెంబర్ 10, (ప్రజా జ్యోతి)** ఎన్ని ప్రభుత్వాలు మారినా, ఎ న్ని పోరాటాలు చేసినా బీసీ కు లాలోని ప్రజల బతుకులు మా త్రం మారడం లేదని ఎమ్మెల్యే పాయల్ శంకర్ అన్నారు. తె లంగాణ చాకలి అయిలమ్మ చూపిన తెగువను స్ఫూర్తిగా తీ సుకొని మరిన్ని పోరాటాలు చే యాల్సిన అవసరం ఉందని ఆయన పేర్కొన్నారు. తెలంగా ణ వీరనారి చాకలి ఐలమ్మ వ ర్ధంతి సందర్భంగా స్థానిక రిమ్స్ ఆసుపత్రి వద్ద బుధవారం అధి కారికంగా నిర్వహించిన కార్య క్రమంలో ఆయన పాల్గొన్నారు. ఈ సందర్భంగా అదనపు కలె క్టర్ శ్యామలా దేవి, రజక సం ఘం నాయకులతో కలిసి ఐల మ్మ విగ్రహానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించా రు. ఆనాడు చాకలి ఐలమ్మ చూపిన తెగువ, పోరాటపటి మా తెలంగాణ యావత్ ప్రజా నీకానికి, తెలంగాణ సాయిధ పోరాటానికి ఊపిరి నిచ్చిందని గుర్తు చేశారు. తెలంగాణ రా ష్ట్రం వస్తే తమ తలరాతలు మారుతాయని, రాష్ట్ర సాధన పోరాటంలో ముందు వరుసలో ఉన్న బీసీలు, ఎన్నో ప్రాణత్యా గాలు చేశారని, కానీ రాష్ట్రం వ చ్చిన బీసీ చేతి వృత్తి కులాలు కష్టాల్లోనే ఉన్నాయని అన్నా రు. వర్ధంతి, జయంతి కార్యక్ర మాలు అధికారికంగా నిర్వహిం చడంతో పాటు తెలంగాణలోని 33 జిల్లాల్లో చాకలి ఐలమ్మ వి గ్రహాలను ప్రభుత్వమే ఏర్పాటు చేయాలని కోరారు. ఈ కార్యక్ర మంలో పలువురు బీసీసంఘం నాయకులు, రజక సంఘం నా యకులు, బిజెపి నేతలు పాల్గొ న్నారు. ఈ కార్యక్రమంలో బిసి సంఘ నాయకులు చిక్కాల ద త్తు, సంతోష్, వినోద్, భరత్, భారతీయ జనతా పార్టీ నాయ కులు ఆదినాథ్ లాలా మున్నా రఘుపతి సచిన్ నిఖిల్ తదిత రులు పాల్గొన్నారు.

# చాకలి ఐలమ్మ చిత్రపటానికి అదనపు కలెక్టర్ నివాళులు



**నిర్మల్, సెప్టెంబర్ 10, ప్రజాజ్యోతి** కలెక్టరేట్ సమావేశ మందిరంలో బుధవారం చాకలి (చిట్యాల) ఐలమ్మ 40వ వర్ధంతి వేడుకలు ఘనంగా నిర్వహించారు. కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరైన అదనపు కలెక్టర్ కిషోర్ కుమార్, ఐలమ్మ చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా అదనపు కలెక్టర్ మాట్లాడుతూ, చాకలి ఐలమ్మ జీవితమే ఒక పోరాటగాథ అని అన్నారు. భూస్వాముల దమనకాండకు వ్యతిరేకంగా, పేదల హక్కుల కోసం ఆమె చేసిన త్యాగం, ధైర్యం నేటి తరాలకు స్ఫూర్తిదాయకమన్నారు. సమాజంలో సమానత్వం, న్యాయం కోసం ప్రతి ఒక్కరూ ఐలమ్మ అడుగుజాడల్లో నడవాలని ఆయన కోరారు. ఈ కార్యక్రమంలో జిల్లా అధికారులు శ్రీనివాస్, మోహన్ సింగ్, వివిధ కుల సంఘాల నాయకులు, సిబ్బంది పాల్గొని ఐలమ్మకు నివాళులర్పించారు.

ప్రజాజ్యోతి ఆదిలాబాద్

11 గురువారం, సెప్టెంబర్ 2025

# వ్యవసాయ మార్కెట్ పాలకవర్గ సమావేశం



**బోథ్, సెప్టెంబర్ 10 (ప్రజా జ్యోతి)** బోథ్ మండల కేంద్రంలోని వ్యవసాయ మార్కెట్ కమిటీ కార్యాలయంలో

చైర్మన్ బొడ్డు గంగారెడ్డి అధ్యక్షతన బుధవారం పాలకవర్గ సమావేశాన్ని నిర్వహించారు. ఈ సమావేశం లో బోథ్ వ్యవసాయ మార్కెట్ లోని పలు అభివృద్ధి పనుల గురించి నిర్ణయాలను తీసుకున్నట్లు తెలిపారు. ఈ సమావేశం లో వైస్ చైర్మన్ ఆడే వసంత్, పాలకవర్గ సభ్యులు, సెక్రటరీ తదితరులు పాల్గొన్నారు.

## అమ్మ ఆదర్శ కళాశాల పనులు పరిశీలించిన మాధ్యమిక విద్యాధికారి



**నార్నూర్ సెప్టెంబర్ 10(ప్రజా జ్యోతి)** ప్రభుత్వ జూనియర్ కళాశాల ను సందర్శించిన జిల్లా మాధ్యమిక విద్యాధికారి గణేషకుమార్ జాదవ్. బుధవారం స్థానిక ప్రభుత్వ జూనియర్ కళాశాల నార్నూర్ కి వచ్చి, అమ్మ ఆదర్శ కళాశాల పనులు పరిశీలించి, కళాశాల అధ్యాపకులతో సమావేశమై ఫేషియల్ రికగ్నేషన్ అటెండెన్స్ త్వరగా పూర్తిచేసి విద్యార్థుల హాజరు శాతం పెంచాలని సూచించారు. ఆయనతో పాటు, సూపరిండెంట్ షేక్ మోసిన్ కళాశాల ప్రిన్సిపల్ వెంకట కేశవులు, మరియు అధ్యాపకులు పాల్గొన్నారు.

## నేటి మహిళాలోకానికి ఐలమ్మ ఒక స్ఫూర్తి



**కుంటాల, సెప్టెంబర్ 10 (ప్రజా జ్యోతి):** కుంటాల మండల కేంద్రం లో చాకలి ఐలమ్మ వర్ధంతి సందర్భంగా విగ్రహానికి పూలమాలవేసి రజక సంఘం ఆధ్వర్యంలో ఘనంగా నివాళి అర్పించారు. ఈ సందర్భంగా బుధవారం బి ఆర్ ఎస్ మండల కన్వీనర్ పడకంటి దత్తు మాట్లాడుతూ తెలంగాణ భూ పోరాటానికి మొట్టమొదట నాంది పలికిన వీర మహిళా ఐలమ్మ అని పేర్కొన్నారు. ఒక ఒంటరి మహిళ అబల,అలుసు కాదు సబల అని దొర ఆగడాలను ధైర్యంగా ఎదిరించిన వీరనారి అని తెలిపారు. ముఖ్యంగా నేటి మహిళ లోకానికి మరో మణికర్ణిక స్ఫూర్తి అని తెలిపారు. అలాగే ప్రతి మహిళ సమస్యలను ధైర్యంగా ఎదుర్కొని ఐలమ్మల పోరాటం చేయాలని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో రజక సంఘం ఉప అధ్యక్షుడు కాశీరాం గజేందర్, కోశాధికారి గడ్డం గజేందర్,మరియు ఆలూరు ప్రవీణ్, కాశీరాం సదాశివ్, అముదారి నరేష్,నాయుడు, కళ్యాణ్ , ముత్యం, దేవేందర్,తదితరులు పాల్గొన్నారు.

# వాగు దాటి వైద్యం అందించిన... వైద్యుడు... వైద్య సిబ్బంది...







**బజార్ హత్నూర్ ప్రజా జ్యోతి 10 సెప్టెంబర్** బజార్ హత్నూర్ మండలం లోని కొత్తపల్లి గ్రామం... ఈ గ్రామం మండల కేంద్రానికి... కేవలం మూడు కిలోమీటర్ల దూరంలో ఉన్న. వర్షం వస్తే వాగు పొంగి ప్రవహిస్తుంది ఎవరి నిర్లక్ష్యమో కానీ. 60 సంవత్సరాల గ్రామానికి. ఇప్పటివరకు సరైన రోడ్డు మార్గం వాగుపై వంతెన లేకపోవడం బాధాకరం... ఈరోజు బజార్ హత్నూర్ మండల వైద్యాధికారి. డాక్టర్ భీమ్ రావు... తమ సిబ్బందితో నడుచుకుంటూ వాగు దాటి... ట్రాక్టర్లో గ్రామానికి చేరి... వైద్య శిబిరం చేపట్టారు... ఈ కార్యక్రమంలో ఎమ్. ఎల్. హెచ్. పి. కళ్యాణి, ఏ. యన్. యం. అనిత, హెల్త్ అసిస్టెంట్ శంకర్, ఆశాలు దురపత, శకుంతల, సవిత, దుర్గ,.. అంగన్వాడి టీచర్ సంగీత.. తది తరులు పాల్గొన్నారు.

# బాసర ఆర్జీయూకేటీ అభివృద్ధికి చర్యలు మంత్రి







**నిర్మల్, సెప్టెంబర్ 10, ప్రజాజ్యోతి:** నిర్మల్ జిల్లాలో గల బాసర ట్రిపుల్ ఐటిని (ఆర్జీయూకేటీ) మరింత అభివృద్ధి చేయడానికి ప్రభుత్వం కట్టుబడి ఉందని రాష్ట్ర ప్రొహిబిషన్, ఎక్సైజ్ శాఖల మంత్రి, జిల్లా ఇన్‌చార్జి మంత్రి జూపల్లి కృష్ణారావు అన్నారు.

బుధవారం బాసర పర్యటనలో భాగంగా మంత్రి క్యాంపస్‌ను సందర్శించి, సుమారు రూ. 1.7 కోట్ల విలువైన మౌలిక వసతుల పనులకు శంకుస్థాపన చేశారు. విద్యార్థులతో ముఖాముఖి సందర్భంగా మంత్రి మాట్లాడుతూ, విద్యార్థులు చదువుతో పాటు క్రీడలు, సాంస్కృతిక కార్యకలాపాలకు ప్రాధాన్యం ఇవ్వాలని సూచించారు. శారీరకంగా, మానసికంగా దృఢంగా తయారవ్వాలన్నారు. భరతనాట్యం, కూచిపూడి, సంగీతం, సాహిత్యం వంటి విభాగాల్లోనూ విద్యార్థులు రాణించాలని పేర్కొన్నారు. ట్రిపుల్ ఐటికి అవసరమైన నిధులు సమకూరుస్తామని తెలిపారు. విద్యార్థులకు సమస్యలకు సానుకూలంగా స్పందించిన మంత్రి, పరిష్కరించగలిగిన వాటిని వెంటనే చర్యలు తీసుకుంటానని, మిగతావి సంబంధిత మంత్రులు, ముఖ్యమంత్రి దృష్టికి తీసుకెళ్తానని తెలిపారు. విద్యార్థులు క్రమశిక్షణతో చదివి మంచి ఉద్యోగాలు సాధించాలని పిలుపునిచ్చారు. నేటి యువత చిన్న చిన్న విషయాలకు ఆత్మహత్యలకు పాల్పడుతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు మంత్రి. జీవితంలో ఒడిదొడుకులు సహజమని, విఫలమైతే ఆగిపోవడం కాదు.. మళ్లీ లేచి నిలబడాలంటూ విద్యార్థులను ప్రేరేపించారు. మొబైల్ ఫోన్లలో మునిగితేలుతూ విలువైన సమయాన్ని వృథా చేయవద్దని సూచించారు. పండగలు, ఆటపాటల పట్ల ఆసక్తి పెంచుకోవాలని కోరారు.

బాసర ట్రిపుల్ ఐటి సాంస్కృతిక అభివృద్ధికి రాష్ట్ర ప్రభుత్వం తరపున రూ. 1 కోటి మంజూరు చేస్తున్నట్లు ప్రకటించారు. భవిష్యత్తులో విద్యార్థులకు మరిన్ని ఉద్యోగావకాశాలు కల్పించేందుకు ప్రత్యేక చర్యలు తీసుకుంటామని చెప్పారు. విద్యార్థులతో భోజనం చేసి, కొత్త యూని ఫామ్ లను పంపిణీ చేశారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ అభిలాష అభినవ్ మాట్లాడుతూ, విద్యార్థులకు అన్ని విభాగాల్లోనూ నాణ్యమైన విద్య, వసతులు అందించేందుకు కృషి చేస్తున్నామని తెలిపారు. ఇప్పటికే పలువురు విద్యార్థులు అగ్రగామి సంస్థల్లో ఉద్యోగాలు సాధించారని చెప్పారు.

ఈ కార్యక్రమంలో భైంసా సబ్ కలెక్టర్ అజ్మీరా సంకేత్ కుమార్, ఐఐఐటి ఉపకులపతి గోవర్ధన్, అధ్యాపకులు, అధికారులు పాల్గొన్నారు.

# దొర పాలనను ఢీకొన్న వీరవనిత -చాకలి ఐలమ్మ


- కొంగు నడుముకు చుట్టి కొడవలి చేత పట్టి
- ఆడ పులిల ఆవేశంగా అలుపు లేని పోరాటం
- దొర దొరసానిల పాలనకు చరమగీతం
- నేటి మహిళాలోకానికి ఐలమ్మ ఒక స్ఫూర్తి
- మాజీ ఎంపిటిసి డి నారాయణ రెడ్డి దన్నూర్ బి



**బోథ్, సెప్టెంబర్ 10 (ప్రజా జ్యోతి)** బోథ్ మండలంలోని దన్నూరు బి గ్రామంలో చాకలి ఐలమ్మ వర్ధంతి సందర్భంగా విగ్రహానికి పూలమాలవేసి రజక సంఘం ఆధ్వర్యంలో ఘనంగా నివాళి అర్పించారు. ఈ సందర్భంగా బుధవారం మాజీ ఎంపిటిసి డి నారాయణ రెడ్డి మాట్లాడుతూ తెలంగాణ భూ పోరాటానికి మొట్టమొదట నాంది పలికిన వీర మహిళా ఐలమ్మ అని పేర్కొన్నారు. ఒక ఒంటరి మహిళ అబల అలుసు కాదు సబల అని దొర ఆగడాలను ధైర్యంగా ఎదిరించిన వీరనారి అని తెలిపారు. తెలంగాణలో మొట్టమొదట భూ పోరాటానికి నాంది పలికిన మహిళ అని చెప్పారు. ముఖ్యంగా నేటి మహిళ లోకానికి మరో మణికర్ణిక స్ఫూర్తి అని తెలిపారు. అలాగే ప్రతి మహిళ సమస్యలను ధైర్యంగా ఎదుర్కొని ఐలమ్మల పోరాటం చేయాలని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో రజక సంఘం అధ్యక్షుడు, తొర్తి రమేష్, భూమేష్, మల్కుల రాజు, సట్ల ప్రవీణ్, మునిమాల గంగయ్య, తోర్తి రాజు, తొర్తి రాము, పద్మశాలి సంఘం అధ్యక్షుడు ఆశాల సదాశివ్, విడిసి అధ్యక్షుడు, తదితరులు పాల్గొన్నారు.

# గంజాయి పై ఉక్కు పాదం

- గంజాయి రహిత జిల్లాగా ఆది లాబాద్ ను తీర్చిదిద్దడం జిల్లా పోలీసుల ప్రధాన లక్ష్యం
- సిరికొండ 66, నేరడిగొండ లో 7 వ్యవసాయ భూములలో గం జాయి మొక్కలు స్వాధీనం
- సిరికొండ మండలం నారాయ ణపూర్ గ్రామం , నేరేడిగొండ మండలం గాజిలి గ్రామాల్లో గం జాయి మొక్కలు స్వాధీనం
- గంజాయి పండించిన ఇద్దరు పై సిరికొండ, నేరడిగొండ పోలీస్ స్టేషన్ లో 2 వేరువేరు కేసులు న మోదు, అరెస్టు, రిమాండ్
- గంజాయి మొక్కల విలువ 6.4 లక్షలు
- ఒక మొక్క దాదాపు పదివేల చొప్పున బహిరంగ మార్కెట్లో విలువ
- గంజాయి పండించిన వారిపై కఠిన చర్యలు
- ప్రభుత్వ పథకాలు, లబ్ధి లభిం చ కుండా సిఫార్సు
- సిసిఎస్ బృందం సహకారంతో గంజాయి లభ్యం
- ఉట్నూర్ ఎఎస్పి కాజల్ సింగ్



ఆదిలాబాద్ బ్యూరో, సెప్టెంబర్ 10, (ప్రజా జ్యోతి)సిరికొండ,నేరేడిగొండ,పోలీస్ స్టేషన్ పరిధిలో పంట చేలలో గంజాయి పండిస్తున్నారనే సి సిఎస్ ఇచ్చోడ సీఐ కి వచ్చిన విశ్వసనీయ సమాచారం మేర కు సిసిఎస్ బృందం ఇచ్చోడ సీఐ ఆధ్వర్యంలో సిరికొండ, నేరేడిగొండ పోలీసులు సం యుక్తంగా ఆయా గ్రామ శివా రులో తనిఖీ చేయగా,సిరికొండ మండలం సిడం దేవు రావు మక్క, సోయా చేనులో వ్యవ సాయ భూమిలో చట్ట వ్యతి రేకంగా పండిస్తున్న 66 గంజా యి మొక్కలు స్వాధీనం చేసు కుని అతనిపై సిరికొండ పోలీస్ స్టేషన్ లో ఎన్ డిపిఎస్ కేసు న మోదు చేయడం జరి గిందని, అదేవిధంగా నేరేడి గొండా పోలీ స్ స్టేషన్ లో పెందూర్ సీతాబా యి తన మక్క చేను లో ఏడు గంజాయి మొక్కలను పండిస్తు న్నట్లు వాటిని స్వాధీనం చేసు కున్నట్లు, ఉట్నూర్ ఎఎస్పి కా జల్ సింగ్ ఐపిఎస్ తెలిపారు. ఈ సందర్భంగా బుధవారం ఇచ్చోడ పోలీస్ స్టేషన్ ను సం దర్శించిన ఉట్నూర్ ఎఎస్పి గంజాయి పండించిన వారిపై కఠిన చర్యలు తీసుకోబడతా యని హెచ్చరిస్తూ, వ్యవసాయ భూమిలో చట్ట వ్యతిరేకంగా గంజాయి మొక్కలను పండి స్తున్న వారి పై ఆయా పోలీస్ స్టేషన్ లో కేసు నమోదు చేసి రిమాండ్ కు తరలించినట్లు తెలిపారు. ఆదిలాబాద్ జి ల్లాను గంజాయి రహిత జిల్లా గా నిర్మించడానికి జిల్లా పోలీ సు యంత్రాంగం జిల్లా ఎస్పీ అ ఖిల్ మహాజన ఐపిఎస్ ఆదేశా ల మేరకు అహర్నిశలు విధుల ను నిర్వర్తిస్తుందని, గంజాయిని జిల్లాలో రూపుమాపడానికి అనుక్షణం జిల్లా పోలీస్ యం త్రాంగం కృషి చేస్తుంటారని తెలిపారు. ఎట్టి పరిస్థితుల్లో నూ గంజాయి జిల్లాలో లభ్య మవ్వకుండా పటిష్టమైన చ ర్యలను చేపడుతున్నట్లు తెలి పారు. గంజాయి పండించడం, వ్యాపారం చేయడం, సేవించ డం, రవాణా చేయడం చట్ట రీ త్యా నేరం నిబంధనలు ఉల్లం ఘించిన వారిపై కఠిన చర్యలు తీసుకోబడతాయని హెచ్చరిం చారు. లభ్యమైన 73 గంజా యి మొక్కల విలువ బహిరంగ మార్కెట్లో ఒక మొక్క దాదాపు 10 వేల చొప్పున మొత్తం 6.4 లక్షల విలువ చేస్తుందని తెలి పారు. సంఘటన స్థలంలో వ్య వసాయ అధికారి చే ధ్రువీకరిం చి పంచనామ నిర్వహించి కే సు దర్యాప్తును చేయడం జరి గిందని తెలిపారు. గంజాయి పై ఉక్కు పాదం మోపుతున్నట్లు గంజాయి పై ప్రత్యేక బృందాలు ఏర్పాటు చేసి జిల్లాలో గంజా యి లేకుండా చర్యలను చేప డుతున్నట్లు తెలిపారు. ఈ కా ర్యక్రమంలో ఇచ్చోడ సీఐ బం డారి రాజు, సిసిఎస్ ఇన్స్పెక్టర్ పి చంద్రశేఖర్, ఎస్సై లు వి పురుషోత్తం, ఇమ్రాన్, పూజ సిసిఎస్ సిబ్బంది, పోలీస్ స్టే షన్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు

# ఆరోగ్యం బాగో లేకుంటే పుస్తెల తాడు అమ్ముకునే పరిస్థితి

ఆరోగ్య శ్రీ ద్వారా పేదలను ఆదుకోవాలి
ఎమ్మెల్యే పాయల్ శంకర్



ఆదిలాబాద్ బ్యూరో, సెప్టెంబర్ 10, (ప్రజా జ్యోతి) పేద ప్రజలకు ఏమైనా ఆరోగ్య పరిస్థితి బాగా లేకుంటే ఆర్థిక పరిస్థితుల నేపథ్యంలో చివర కు పుస్తెలతాడు అమ్ముకొని వై ద్య చికిత్సలు చేయించుకునే పరిస్థితి నెలకొందని ఆదిలాబా ద్ ఎమ్మెల్యే పాయల్ శంకర్ ఆ వేదన వ్యక్తం చేశారు. అందుచే తనే రాష్ట్ర ప్రభుత్వం పేదలకు అండగా నిలిచేలా, అనారో గ్యంతో ఆసుపత్రి చేరే పేదల కో సం ఆరోగ్య శ్రీ పథకం ద్వారా ప్రత్యేక వైద్య సేవలు అందిం చాలని కోరారు. ఆదిలాబాద్ లోని ఎమ్మెల్యే క్యాంపు కార్యా లయంలో బుధవారం చేపట్టిన సీఎంఆర్ఎఫ్ చెక్కుల పంపిణీ కార్యక్రమంలో ఆయన పాల్గొ న్నారు. ఈ సందర్భంగా 9 లక్ష ల 57 వేల రూపాయలు విలు వ చేసే 41 చెక్కులను బాధితు లకు ఎమ్మెల్యే అందజేశారు. ఈ మేరకు ఎమ్మెల్యే పాయల్ శంక ర్ మాట్లాడుతూ ఆసుపత్రిలో చేరిన పేదలు, వైద్య ఖర్చుల ని మిత్తం సీఎం సహాయ నిధికి దరఖాస్తు చేసుకుంటే ఖర్చైన మొత్తంలో 20 నుండి 30 శా తం మాత్రమే డబ్బులు వస్తు న్నాయని తెలిపారు. కావున అత్యవసర సమయాల్లో అండ గా నిలిచేందుకు ప్రజలు సైతం ఆరోగ్య ఇన్సూరెన్స్ లు చేయిం చుకోవాలని ఎమ్మెల్యే సూచిం చారు. ఈ కార్యక్రమంలో పలు వురు బిజెపి నాయకులు భీమ్ సన్ రెడ్డి, జోగు రవి, దయాక ర్, సంతోష్,సత్యనారాయణ, రఘుపతి,దినేష్ మాటోలీయా, దాము, తదితరులు పాల్గొన్నా రు.

# మర్యాదపూర్వకంగా మంత్రిని కలిసిన రామ్ కిషన్ నాయక్

స్థానిక సంస్థల ఎన్నికల్లో పార్టీ వ్యక్తుల గెలుపుకు కృషి చేయాలి మంత్రి వివేక్ వెంకట్ స్వామి వెల్లడి




ఖానాపూర్ సెప్టెంబర్ 10 (ప్రజా జ్యోతి ) రానున్న స్థానిక సంస్థల ఎన్నికల్లో ఖానాపూర్ నియోజకవర్గం లో ఎమ్మెల్యేను గెలిపించిన తీరులో అధికార పార్టీ వ్యక్తులనుగెలిపించాలని తెలంగాణ రాష్ట్ర కార్మిక శాఖ మంత్రి వివేక్ వెంకటస్వామి అన్నారు నియోజకవర్గ ఉట్నూర్ కు చెందిన సీనియర్ పార్టీ నాయకులు రిటైర్డ్ జిల్లా పరిశ్రమల అధికారి జాదవ్ రామకృష్ణ నాయక్ హైదరాబాద్ లో మంత్రి వివేక్ వెంకటస్వామి ని మర్యాదపూర్వకంగా కలిసి సన్మానించారు ఈ సందర్భంగా రానున్న ఎంపిటిసి జడ్పిటిసి సర్పంచ్ ఎన్నికల్లో ఉత్సాహంగా పనిచేసే అధికార పార్టీకి చెందిన వ్యక్తుల్ని గెలిపించడంలో సామూహికంగా కృషి చేయాలి అన్నారు కార్యక్రమంలో రామ్ కిషన్ నాయక్ తో పాటు బాబురావు లు పాల్గొన్నారు

# నిర్మల్ జిల్లాలో దెబ్బతిన్న పంటలను పరిశీలించిన మంత్రి జూపల్లి



నిర్మల్ సెప్టెంబర్ 10, ప్రజాజ్యోతి నిర్మల్ జిల్లాలోని బాసర మండలంలో ఇటీవల వర్షాలకు దెబ్బతిన్న పంటలను ఉమ్మడి ఆదిలాబాద్ జిల్లా ఇంచార్జి మంత్రి జూపల్లి కృష్ణారావు పరిశీలించారు. రైతులతో మాట్లాడి ధైర్యం చెప్పారు. నష్టపోయిన రైతులను ఆదుకుంటామన్నారు. దెబ్బతిన్న పంట లను పూర్తిస్థాయిలో సర్వే చేసి ప్రభుత్వానికి అందజేయాలని అధికారులను ఆదేశించారు. రైతులకు నష్టపరిహారం కోసం తన వంతు కృషి చేస్తానని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో భైంసా సబ్ కలెక్టర్ అజ్మీర సంకేత్ కుమార్, డీఎంహెచ్వో రాజేందర్, వ్యవసాయ శాఖ అధికారి అంజి ప్రసాద్తో పాటు పలువురు అధికారులు పాల్గొన్నారు.

# భాగవతం పరీక్షలో బాలుడి ప్రతిభ



బోథ్, సెప్టెంబర్ 10 (ప్రజా జ్యోతి) బోథ్ మండల కేంద్రానికి చెందిన నమలికొండ సంతోష్ కుమార్ శ్రీదేవి దంపతుల కుమారుడు సుజయ్ కుమార్ శర్మ భాగవతాన్ని చేతితో రాసి ప్రతిభ కనబరిచినట్లు బుధవారం తెలిపారు. ఈ సందర్భంగా బాలుడి తల్లిదండ్రులు తెలుపుతూ ప్రస్తుతం తిరుపతి లోని కంచికామకోటి పీఠం ఆధ్వర్యంలోని ఇంటిగ్రేటెడ్ వేద పాఠశాల లో ఇంగ్లీష్ మీడియం లో ఎనిమిదవ తరగతి తో పాటు వేద విద్యను అభ్యసిస్తున్నాడు. ఈ క్రమంలో పాఠశాలలో వివిధ విభాగాల్లో పోటీలను ఏర్పాటు చేయగా సుజయ్ భాగవతాన్ని వ్రాసి తన ప్రతిభ ను కనబర్చారు. ఇందుకు గాను కంచికామకోటి పీఠాధిపతులు విజయేంద్రసరస్వతి స్వామి చేతుల మీదుగా ప్రశంసా పత్రంతో పాటు మూడు వేల నగదు అలాగే ఆశీస్సులను అందజేసినట్లు పేర్కొన్నారు. ఈ ఘనత పట్ల సుజయ్ తల్లి దండ్రులతో పాటు పాఠశాల ప్రిఅలన్సిపాల్, కరస్పాండెంట్ కృష్ణవేణి, వెంకటసుబ్రమణ్యంలు ఆనందం వ్యక్తం చేస్తూ అభినందనలు తెలిపారు.

# యూరియా కోసం లైన్ లో క్యూ కట్టిన రైతులు



**కడెం,సెప్టెంబర్10(ప్రజా జ్యోతి):**
కడెం మండలంలో యూరియా కోసం రైతులు వ్యవసాయ సహకార సంఘాల ముందు బారులు తీరుతున్న కూడా,యూరియా కొరత తీర్చడంలో ప్రభుత్వం విఫలమైందని రైతులు ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. బుధవారం కడెం మండలంలోని లింగాపూర్ ఫర్టిలైజర్ షాపు ముందు యూరియా కోసం రైతులు బారులు తీరారు.రైతులు మాట్లాడుతూ గత 4 రోజులుగా యూరియా కోసం పిఏసిఎస్,వ్యవసాయ సహకార సంఘాల కార్యాలయాల చుట్టూ తిరుగుతున్న యూరియా దొరకడం లేదని రైతులు ఆవేదన వ్యక్తం చేశారు. ఒకపక్క యూరియా అందక వరి ఎదుగుదలలో ఇబ్బందులు ఏర్పడుతున్నాయన్నారు. ప్రభుత్వం ఇప్పటికైనా రైతులకు సరిపడ యూరియా సప్లై చేయాలని రైతులు కోరుతున్నారు.

## పెంపుడు కుక్క యజమాని పై దాడి

**కడెం, సెప్టెంబర్ 10(ప్రజా జ్యోతి):** మండలంలోని అంబారిపేట్ గ్రామంలో సొంత యజమానినే, పెంపుడు కుక్క తీవ్రంగా దాడి చేసి ఆరోగ్యరీత్యా యజమాని ని హాస్పిటల్ పలు చేసిన ఘటన మండలంలోని అంబారిపేట్ గ్రామంలో చోటుచేసుకుంది. స్థానికులు తెలియజేసిన వివరాల ప్రకారం మండలంలోని అంబారిపేట్ గ్రామానికి చెందిన కస్తూరి గంగన్న, అనే వ్యక్తి స్థానికంగా చికెన్ సెంటర్ నడిపేవాడు బుధవారం ఉదయం నుండి తన పెంపుడు కుక్క విచిత్రంగా ప్రవర్తిస్తూ సాయంత్రం 4 గంటల నుండి 5 గంటల ప్రాంతంలో అతనిపై దాడి చేసి అతని ని, రక్తపు మడుగులో ఈడ్చుకెళ్తున్న క్రమంలో గమనించిన గ్రామస్తులు వీధి కుక్క దాడి నుండి అతని ని,కాపాడి నిర్మల్ హాస్పిటల్ నందు చికిత్స చేయించి యజమానికి ప్రాణాపాయ స్థితి నుండి కాపాడారు. అనంతరం గ్రామస్తులు మాట్లాడుతూ ప్రతి గ్రామంలో వీధి కుక్కలు రోజులకు జనాలపై దాడులు పెరగడంతో వాటిని అరకట్టవలసిన బాధ్యత ప్రభుత్వంపై ఎంతగానో ఉందని వారు పేర్కొన్నారు.

## పిడుగుపాటుతో ముగ్గురు మృతి..

వ్యవసాయ పనులకు పోయి తిరిగి వస్తుండగా జరిగిన సంఘటన



**ఖానాపూర్ సెప్టెంబర్ 10 (ప్రజాజ్యోతి)**నిర్మల్ జిల్లా పెంబి మండలం లోని గుమ్మేన ఏంగ్లాపూర్ గ్రామానికి చెందిన భార్య భర్తలు అల్లేపు ఎల్లయ్య,ఆల్లేపు ఏళ్లవ్వ మరో వ్యక్తి బండారు వెంకటి అనే ముగ్గురు గ్రామ సమీపంలోని వ్యవసాయ పనులకు వెళ్లి తిరిగి వస్తుండగా ఉరుములుమెరుపులతో పిడుగుపడి ముగ్గురు అక్కడికక్కడే బుధవారం రాత్రి మృతి చెందారు సంఘటన వివరాలను పోలీసులు దర్యాప్తు చేస్తున్నారు

# భగత్ సింగ్ స్ఫూర్తితో డ్రగ్స్, గంజాయి, మాధకద్రవ్యాలకు వ్యతిరేకంగా పోరాడుదాం

- నిర్లక్ష్యంగా వ్యవహరించిన ఈగల్, నార్కోటిక్, ఎన్ఫోర్స్మెం ట్ వింగ్,ఎలైట్ యాక్షన్ గ్రూప్, డ్రగ్ కంట్రోల్ అడ్మినిస్ట్రేషన్ శా ఖ అధికారులను సస్పెండ్ చే యాలి
- ఫార్మా, కెమికల్ పరిశ్రమల పేరిట డ్రగ్స్ దందాకు పాల్పడు తున్న దుర్మార్గులను కఠినంగా శిక్షించాలి
- ఏఐవైఎఫ్ జిల్లా కార్యదర్శి మెస్రం భాస్కర్



**ఆదిలాబాద్ బ్యూరో, సెప్టెంబర్ 10, (ప్రజా జ్యోతి)** చాప కింద నీరులా ప్రవహిస్తు న్న డ్రగ్స్ దందా కోట్ల రూపాయ ల మాఫియాగా ఎదుగుతుంటే డ్రగ్స్ నిర్మూలన కోసమే ఏర్పడి న ఈగల్, నార్కోటిక్, ఎన్ఫో ర్స్మెంట్ వింగ్,ఎలైట్ యాక్షన్ గ్రూప్, డ్రగ్ కంట్రోల్ అడ్మిని స్ట్రేషన్ వంటి సంస్థలు ఏం చేస్తున్నాయని అఖిల భారత యువజన సమాఖ్య (ఏఐ వై ఎఫ్) జిల్లా కార్యదర్శి మెస్రం భాస్కర్ ప్రశ్నించారు. ఇటీవల చర్లపల్లి ఇండస్ట్రియల్ ఏరి యాలో కోట్లు విలువ చేసే డ్ర గ్స్, సంబంధిత కెమికల్స్ పట్టు బడటం సిగ్గు చేటు అని, డ్రగ్స్, గంజాయి, మాధకద్రవ్యాలను నిర్మూలించాలని,రాష్ట్ర వ్యా ప్తంగా అన్ని పరిశ్రమలలో ప్ర భుత్వం తక్షణమే విస్తృత తని ఖీలు చేపట్టాలని, డ్రగ్స్ తయా రు చేస్తున్న, సరఫరా చేస్తున్న దుర్మార్గులపై కఠిన చర్యలు తీ సుకోవాలని డిమాండ్ చేస్తూ ఆదిలాబాద్ జిల్లా కేంద్రంలో జగ్జీవన్ రావు చౌరస్తాలో నిరస న చేపట్టారు. ఈ సందర్భంగా ఏ ఐవైఎఫ్ మెస్రం భాస్కర్ మా ట్లాడుతూషహీద్ భగత్ సింగ్ సెప్టెంబర్ 28న మన దేశంలో జన్మించారని, దేశ స్వాతం త్ర్యం కోసం ఉరికొయ్యలను సైతం లెక్కచేయకుండా, భవి ష్యత్తు తరాల కోసం బ్రిటీష్ ముష్కరులను ఎదిరించి వీరో చిత పోరాటాలు చేసి వీరమ రణం పొందరన్నారు. కానీ, భగత్ సింగ్ కలలుగన్న స్వరా జ్య ఆకాంక్షలు నెరవేరలేదన్నా రు. విద్యార్థులకు,యువతకు ఆదర్శప్రాయుడైన భగత్ సింగ్ స్ఫూర్తితో నేటి యువత చెడు మార్గాలను,చెడు అలవాట్లను విడనాడాలని, అందుకే భగత్ సింగ్ 118వ జయంతి సంద ర్భంగా స్టాప్ డ్రగ్స్ -స్టార్ట్ స్పో ర్ట్స్ పేరిట రాష్ట్ర వ్యాప్తంగా ప్ర చార కార్యక్రమాలు చేపట్టను న్నట్లు, ఇందులో భాగంగానే ర్యాలీ నిర్వహిస్తున్నామన్నా రు.అదే విధంగా అతి తక్కువ సమయంలో యువకులను లో బరచుకొని, యువతను నిర్వీ ర్యం చేసే డ్రగ్స్, గంజాయి ఇత ర మత్తు పదార్థాల వలన వ్య క్తులు, కుటుంబాలు తద్వారా సమాజమే సంక్షోభానికి గుర వుతుందని, వీటిపట్ల కఠినంగా వ్యవహరించి డ్రగ్స్ నిర్మూలన లో తమ చిత్తశుద్ధి నిరూపిం చుకోవాల్సిన బాధ్యత తెలం గాణ ప్రభుత్వానిదేనని వారు డిమాండ్ చేశారు. చర్ల పల్లి లోని వాగ్దేవి ల్యాబ్ యాజమా న్యాన్ని ప్రధాన నిందితుడు శ్రీని వాస్, విజయ్ ఓలేటి, తానాజి పట్వారీ తదితరులను కఠినం గా శిక్షించాలని తెలిపారు. రా ష్ట్రంలో అనుమతి లేని కెమిక ల్ ,ఫార్మా ఇతర కంపెనీలపై దృష్టి పెట్టాలని,అనుమతి లేని ఫ్యాక్టరీల యాజమాన్యంపై చ ర్యలు తీసుకోవాలన్నారు. పరిశ్రమల ఏర్పాటు చేసుకోవ డానికి రెంట్ లకు, లీజుకు ఇస్తున్న యజమానులు బాధ్య తను మరువకుండా ఆయా పరిశ్రమల్లో ఏమి తయారు చేస్తున్నారో ముందుగా పరిశీ లించాలన్నారు. రాష్ట్ర ముఖ్య మంత్రి రేవంత్ రెడ్డి డ్రగ్స్ ను అరికట్టడంలో చొరవ చూపిస్తు న్నా ఆయా శాఖల అధికారు లు మాత్రం నిర్లక్ష్యంగా వ్యవహ రిస్తున్నారని, అటువంటి అధి కారులను సస్పెండ్ చేయాలని వారు డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో మాడవి దిగంబ ర్, మెస్రం విలాస్, బబ్లూ, శ్రీధ ర్, పోచన్న, సురేష్, బాబా, తదితరులు పాల్గొన్నారు.

# భూమి కోసం, భుక్తి కోసం, వెట్టి చాకిరి విముక్తి కోసం నిఖార్సు గా పోరాడిన వీరనారి ఐలమ్మ

**చాకలి ఐలమ్మ జయంతిని అధికారికంగా జరిపిన ముఖ్య మంత్రి కేసీఆర్**

**ఎమ్మెల్యే అనిల్ జాదవ్**









**ఆదిలాబాద్ బ్యూరో, సెప్టెంబర్ 10, (ప్రజా జ్యోతి)** తెలంగాణ వీరవరిత చాకలి ఐలమ్మ నువ్వు స్ఫూర్తిగా తీసుకొని ప్రతి ఒక్క మహిళ సమస్యల సాధన కోసం పోరాడాలని భూమి కోసం భుక్తి కోసం వెట్టిచాకిరి విముక్తి కోసం నికారసుగా పోరాడిన వీరనారి అయిలమ్మ నేడు ఆద ర్శంగా నిలుస్తుందని బోథ్ ఎ మ్మెల్యే అనిల్ జాదవ్ పిలుపు నిచ్చారు. చాకలి ఐలమ్మ వ ర్ధంతి సందర్భంగా నెరడిగొండ మండలంలోని తేజాపూర్ గ్రా మంలో నిర్వహించిన కార్యక్ర మానికి బోథ్ ఎమ్మెల్యే అనిల్ జాదవ్ ఐలమ్మ విగ్రహనికి పూ లమాల వేసి ఘనంగా నివాళు లర్పించారు. అనంతరం విగ్ర హ ఆవరణలో రజక సంఘం సభ్యులతో కలిసి మొక్కను నా టారు. అనంతరం కార్యక్రమాని కి వచ్చిన ఎమ్మెల్యేకి రజక సం ఘం సభ్యులు ఘణంగా సన్మా నించారు. ఈ సందర్భంగా ఎ మ్మెల్యే అనిల్ జాదవ్ మాట్లా డుతూ చిట్యాల ఐలమ్మ ఉద్య మాలతో చాకలి ఐలమ్మ గా గు ర్తింపు పొందారని,తొలి భూపో రాటానికి నాంది పలికిన వీర వ నిత, సామాజిక ఆధునిక పరి ణామానికి నాంది పలికిన స్త్రీ ధైర్యశైలిగా పెరుపొందారన్నా రు. తెలంగాణ రాష్ట్రం వచ్చిన తర్వాత ముఖ్యమంత్రి కేసీఆర్ చాకలి ఐలమ్మ జయంతిని, వ ర్ధంతిని అధికారికంగా నిర్వహి స్తోందని అన్నారు. ఈ కార్యక్ర మంలో మండల నాయకులు, రజక సంఘం సభ్యులు పాల్గొ న్నారు.

# అర్హులైన పేదలందరికీ పథకాలు అందించడమే ప్రభుత్వ లక్ష్యం







మంత్రి జూపల్లి కృష్ణారావు.

**నిర్మల్ జిల్లా ప్రతినిధి ,సెప్టెంబర్ 10 ,( ప్రజాజ్యోతి ).** ప్రభుత్వ అభివృద్ధి, సంక్షేమ పథకాలను సద్వినియోగం చేసుకుని అభివృద్ధి సాధించాలని రాష్ట్ర ప్రొహిబిషన్, ఎక్సైజ్, పర్యాటక శాఖల మంత్రి, జిల్లా ఇన్‌చార్జి మంత్రి జూపల్లి కృష్ణారావు అన్నారు.

నిర్మల్ గ్రామీణ మండలం కొండాపూర్ సమీపంలోని చంద్రశేఖర్ ఫంక్షన్ హాల్ ప్రాంగణం బుధవారం సాయంత్రం ప్రభుత్వ పథకాల పండుగ వేదికగా మారింది. మంత్రి ఆధ్వర్యంలో వివిధ పథకాల లబ్ధిదారులకు అర్హత పత్రాలు, చెక్కులు పంపిణీ చేశారు.

ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ, అర్హులైన ప్రతి పేద కుటుంబానికి సంక్షేమ పథకాలు అందించడమే రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన లక్ష్యమని స్పష్టం చేశారు. పేద ప్రజలందరినీ ఆర్థికంగా బలోపేతం చేసే దిశగా ప్రభుత్వం కృషి చేస్తోందని తెలిపారు. రాష్ట్రవ్యాప్తంగా రేషన్ కార్డుల పంపిణీ వేగంగా సాగుతోందని, నిర్మల్ జిల్లాలో ఇప్పటివరకు 35,769 కొత్త రేషన్ కార్డులు అర్హులకు అందజేయడం జరిగిందని తెలిపారు. ఇల్లు లేని పేదలకు సొంతింటి కల నెరవేర్చే దిశగా ఇందిరమ్మ ఇండ్ల మంజూరులో ప్రభుత్వం కట్టుబడి ఉందని తెలిపారు. దశలవారీగా అర్హులందరికీ ఇండ్లు అందజేస్తామని మంత్రి అన్నారు. మహిళల ఆర్థిక సాధికారతపై ప్రత్యేక దృష్టి సారించామని, మహిళా సంఘాలను బలోపేతం చేస్తూ, వారికి పెద్దఎత్తున రుణాలను మంజూరు చేస్తున్నామని తెలిపారు. రుణాల మంజూరు, వసూళ్లలో నిర్మల్ జిల్లా మహిళా సంఘాలు రాష్ట్రంలోనే మొదటి స్థానంలో నిలవడం గర్వకారణమని మంత్రి అభినందించారు. ఆదిలాబాద్ పార్లమెంట్ సభ్యుడు గోడం నగేష్ మాట్లాడుతూ, పేదల కోసం ప్రభుత్వం చేపడుతున్న పథకాల అమలులో కేంద్రం, రాష్ట్రం సమన్వయం అవసరమని సూచించారు. అధికార యంత్రాంగం ప్రతి అర్హుడికి సంక్షేమ పథకాల లబ్ధి చేరేలా కృషి చేయాలని పిలుపునిచ్చారు. జిల్లా కలెక్టర్ అభిలాష అభినవ్ మాట్లాడుతూ, జిల్లాలో పథకాల అమలు సమర్థవంతంగా జరుగుతోందని, అధికారులు ఎల్లప్పుడూ లబ్ధిదారుల పక్షాన పని చేస్తున్నారని తెలిపారు. జిల్లా మహిళా సంఘాలు అన్ని రంగాల్లో రాష్ట్రానికి ఆదర్శంగా నిలుస్తున్నాయని చెప్పారు. పథకాల అమలుపై ఎప్పటికప్పుడు సమీక్షలు నిర్వహిస్తూ అధికారులకు మార్గదర్శకత్వం అందిస్తున్నామని అన్నారు

ఈ కార్యక్రమంలో భాగంగా పలువురు లబ్ధిదారులకు ఇందిరమ్మ ఇండ్ల మంజూరు పత్రాలు, కొత్త రేషన్ కార్డులు, మహిళా సంఘాలకు రుణాల చెక్కులు అందజేశారు. అలాగే సూక్ష్మ హరిత ఆహారంపై పోస్టర్లను ఆవిష్కరించిన మంత్రి, ఎంపీ, ఎమ్మెల్యేలు కలిసి సూక్ష్మ హరిత ఆహార కేంద్రాన్ని ప్రారంభించారు. అనంతరం సేంద్రీయ పదార్థాలతో తయారు చేసిన ఆహార పదార్థాలను రుచి చూశారు. మహిళా సంఘాల ద్వారా ఏర్పాటు చేసిన స్టాళ్లను సందర్శించారు. అనంతరం లబ్ధిదారునికి మంజూరైన సంచార చేపల విక్రయ వాహనాన్ని రిబ్బన్ కత్తిరించి మంత్రి ప్రారంభించారు.

ఈ కార్యక్రమంలో ఎమ్మెల్సీ దండే విఠల్, నిర్మల్ ఎమ్మెల్యే ఏలేటి మహేశ్వర్ రెడ్డి, ఖానాపూర్ ఎమ్మెల్యే వెడ్మా బొజ్జు పటేల్, అదనపు కలెక్టర్లు ఫైజాన్ అహ్మద్, కిషోర్ కుమార్, భైంసా సబ్ కలెక్టర్ అజ్మీరా సంకేత్ కుమార్, జిల్లా అధికారులు, ప్రజాప్రతినిధులు, మహిళా సంఘాలు, పెద్ద సంఖ్యలో లబ్ధిదారులు పాల్గొన్నారు.

# ఏమాయికుంట బుషీ పంచ మి వేడుకల్లో బోథ్ ఎమ్మెల్యే అనిల్ జాదవ్





**ఖానాపూర్ నియోజకవర్గ ఇం చార్జి భూక్య జాన్సన్ నాయక్**

**ఆదిలాబాద్ బ్యూరో, సెప్టెంబర్ 10, (ప్రజా జ్యోతి)** ఇంద్రవెల్లి మండలంలోని ఏమా యికుంటలో జరిగిన మథుర సమాజ్ యొక్క కాలు బాబా బుషి పంచమి వెడుకలకు ఖా నాపూర్ నియోజకవర్గ బీఆర్ ఎస్ పార్టీ ఇంచార్జి భూక్య జాన్సన్ నాయక్ తో కలిసి బోథ్ ఎమ్మెల్యే అనిల్ జాదవ్ హాజరయ్యారు. ఈ సందర్భం గా సూరజ్ మహరాజ్ ఆశీ ర్వాదం తీసుకున్నారు. అనం తరం పంచమి వేడుకలకు వ చ్చిన ఎమ్మెల్యే అనిల్ జాదవ్ కి మథుర సమాజ్ సభ్యులు సన్మానించారు. అనంతరం ఎమ్మెల్యే అనిల్ జాదవ్, ఖానా పూర్ నియోజకవర్గ ఇంచార్జి జాన్సన్ నాయక్, మాజీ జడ్పీ చైర్మన్ రాథోడ్ జనార్దన్, మథు ర సమాజ్ సాంప్రదాయ దుస్తు లతో నృత్యాలు చేశారు. వీరి వెంట మథుర సమాజ్ నాయ కులు నానక్ సింగ్, ప్రతాప్, హ రిచంద్, గులాబ్ సింగ్, భారత్, రాజేందర్, మెర్సింగ్, చందర్, మెర్బాన్ తదితరులు ఉన్నా రు.

# అమ్మ ఆదర్శ కళాశాల పనులు పరిశీలించిన మాధ్యమిక విద్యాధికారి

**నార్నూర్ సెప్టెంబర్ 10(ప్రజా జ్యోతి)** ప్రభుత్వ జూనియర్ కళాశాల ను సందర్శించిన జిల్లా మాధ్యమిక విద్యాధికారి గణేషకుమార్ జాదవ్. బుధవారం స్థానిక ప్రభుత్వ జూనియర్ కళాశాల నార్నూర్ కి వచ్చి, అమ్మ ఆదర్శ కళాశాల పనులు పరిశీలించి, కళాశాల అధ్యాపకులతో సమావేశమై ఫేషియల్ రికగ్నేషన్ అటెండెన్స్ త్వరగా పూర్తిచేసి విద్యార్థుల హాజరు శాతం పెంచాలని సూచించారు. ఆయనతో పాటు, సూపరిండెంట్ షేక్ మోసిన్

కళాశాల ప్రిన్సిపల్ వెంకట కేశవులు, మరియు అధ్యాపకులు పాల్గొన్నారు.



# తల్లి శిశువు ఆరోగ్య సంరక్షణ పై దృష్టి పెట్టాలి

**జిల్లా కలెక్టర్ రాజర్షి షా**

**నవజాత శిశు మరణాలపై సమీక్ష**





**ఆదిలాబాద్ బ్యూరో, సెప్టెంబర్ 10, (ప్రజా జ్యోతి)** నవజాత శిశు సంరక్షణ పై తగి న చర్యలు తీసుకోవాలని, తల్లి శిశువుల సంరక్షణకు అధిక ప్రా ధాన్యతను ఇవ్వాలని జిల్లా క లెక్టర్ రాజర్షి షా ఆదేశించారు. బుధవారం రోజున క్యాంప్ కా ర్యాలయంలో జిల్లా కలెక్టర్ రా జర్షి షా వైద్యాధికారులతో స మీక్ష నిర్వహించారు. జిల్లాలో ఇటీవల నమోదైన నవజాత శిశు మరణాలపై వివరాలు సే కరించి, తగిన చర్యలు తీసుకో వాలని ఆయన అధికారులను ఆదేశించారు. ఈ సందర్భంగా డిఎంహెచ్ఓ, జిల్లా ఆసుపత్రి సూపరింటెండెంట్, ప్రాథమిక ఆరోగ్య కేంద్రాల అధికారులు హాజరై నివేదికలు సమర్పించా రు. ఈ సందర్భంగా ఐసీఎం ఆ ర్ టీమ్ ఐసిఎంఆర్ సంకల్ప పవర్ పాయింట్ ప్రజెంటేషన్ ద్వారా వివరించారు. జిల్లా కలె క్టర్ రాజర్షి షా మాట్లాడుతూ తల్లీ శిశు ఆరోగ్య సంరక్షణపై మరింత దృష్టి పెట్టాలని సూ చించారు. తగిన సమయానికి వైద్య సేవలు అందించడం, సక్ర మమైన గర్భస్థ శిశు పర్యవేక్ష ణ, ప్రసూతి సేవల్లో నాణ్యత మెరుగుపర్చడం ద్వారా ఈ మరణాలను తగ్గించవచ్చు" అని కలెక్టర్ పేర్కొన్నారు. గ్రా మీణ ప్రాంతాల్లో అవగాహన కార్యక్రమాలు నిర్వహించాలని సూచనలు చేశారు. జిల్లాలో ఒక అంకెల శిశు మరణాలను సాధించేందుకు కార్యక్రమ అ మలు పర్యవేక్షణను బలోపే తం చేయాలని ,"15 నుండి 10 కన్నా తక్కువకు శిశు మరణా లను తగ్గించేందుకు. దీని కోసం మరింత సమర్థవంతమైన వ్యూహాలు అవసరం" అని పే ర్కొన్నారు. జిల్లాలో పిఎం -జ న్మాన్ మొబైల్ యూనిట్లు, జన ని వేటింగ్ రూమ్స్, నర్సులు%-% మిడ్‌వైఫ్స్‌కి ప్రత్యేక శిక్షణ, ని లోఫర్ ఆసుపత్రి ఆధ్వర్యంలో మెంటరింగ్ ప్రోగ్రాం వంటి చ ర్యలు కొనసాగుతున్నాయని తెలిపారు. ఈ సమీక్షలో రిమ్స్ డైరెక్టర్ జైసింగ్ రాథోడ్, జిల్లా వైద్యాధికారి నరేందర్ రాథోడ్, జిల్లా ఆరోగ్య శాఖ అధికారు లతో పాటు ఐసిఎంఆర్ టీమ్ , అడిషనల్ డిఎంఎచ్ఓ.మనో హర్, ఎస్ ఎన్ సి యు నోడల్ అధికారి, సంబంధిత శాఖల అధికారులు పాల్గొన్నారు.

# జీపీవోల కౌన్సెలింగ్



**ఆదిలాబాద్ బ్యూరో, సెప్టెంబర్ 10, (ప్రజా జ్యోతి)** కొత్తగా నియామకం కానున్న గ్రామ పాలన అధికారుల (జీ పీవో) పోస్టింగుకు సంబంధించి జిల్లాలో రెండు విడతల్లో నిర్వ హించిన పరీక్షల్లో 83 మంది అ ర్హత సాధించారు. వారికి బుధ వారం కలెక్టరేట్ సమావేశమం దిరంలో జిల్లా కలెక్టర్ రాజర్షి షా కౌన్సిలింగ్ నిర్వహించారు.

## కాసిపేట 1 ఇంక్లైన్ పనులను పరిశీలించిన

# జనరల్ మేనేజర్ రాధాకృష్ణ



**కాసిపేట సెప్టెంబర్ 10 (ప్రజా జ్యోతి)**
బుధవారం మందమర్రి ఏరియా జనరల్ మేనేజర్ ఎన్. రాధకృష్ణ మొదటిసారి గా కాసిపేట 1 ఇంక్లైన్ అండర్ గ్రౌండ్ లో పనులను పర్యవేక్షించారు. సంస్థ లక్ష్యాలను, ఉత్పత్తి, ఉత్పాదకతలను, రక్షణ తో కూడిన ఉత్పత్తి తీసి సంస్థ కు మంచి పేరు తీసుకురావడంలో అందరూ భాగస్వామ్యం అవ్వాలని అన్నారు. ఆలోచించి,ఓపికతో అనుభవము కలిగిన వారి సలహాలతో పని చేయాలని,మందమర్రి ఏరియాలో కాసిపేట 1 గని మంచి ఉత్పత్తిని తీసుకురావాలని .గతంలో కాసిపేట గనిలో పనిచేసినప్పుడు ప్రతి ఒక్కరు సమిష్టి గా పని చేసి లక్ష్యాన్ని అందిగామించేవారమని, ఉత్పత్తి తీసుకురావడనికి అందరు కలసికట్టుగా పని చేశారు అని. క్రమశిక్షణ కు కాసిపేట ఉద్యోగులు ప్రతీకగా నిలిచారని అన్నారు. సరైన పని ముట్లను ఉపయోగించి,నైపుణ్యత తో పని చేయాలని . ప్రతి ఒక్కరు ఇంటి నుండి హెల్మెట్ పెట్టుకునిరావాలని,గని లో రక్షణతో పని చేయాలని అప్పుడే అందరు సంతోషంగా ఉండడం వల్ల ఆర్ధికంగా కూడా బలంగా ఉంటామని అన్నారు. మందమర్రి గ్రూపు ఏజెంట్ డి.రాంబాబు మాట్లాడుతూ సంస్థ ఇచ్చిన ఉత్పత్తి లక్ష్యం చేరుకోవడానికి అందరం కృషి చేయాలని అన్నారు. మేనేజర్ డి.సతీష్ మాట్లాడుతూ కంపెనీ ఇచ్చిన లక్ష్యాన్ని చేరుకోవడానికి కృషి చేస్తామని తెలిపారు, ఈ కార్యక్రమంలో కాసిపేట సేఫ్టీ అధికారి నిఖిల్ అయ్యర్,డిప్యూటీ మేనేజర్ వెంకటేష్,అండర్ మేనేజర్ హిమాలయ, సంక్షేమాధికారి మీర్జా గౌస్ జీషాన్,సర్వేయర్ ప్రభాకర్,ఖాన్ పాల్గొన్నారు.

## బహుజన ధీశాలి వీరనారి చాకలి ఐలమ్మ



**జన్నారం,సెప్టెంబర్10(ప్రజాజ్యోతి)**జన్నారం మండల రజక సంఘం ఆధ్వర్యంలో బుధవారం రోజున చాకలి ఐలమ్మ వర్ధంతి వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఆమె చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళు లర్పించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ భూమికోసం, భుక్తి కోసం, వెట్టి చాకిరి విముక్తి కోసం పోరాడి తెలంగాణ ప్రజల తెగువను, పోరాట స్ఫూర్తిని ప్రపంచానికి చాటిచెప్పిన బహుజన దీశాలి, వీరనారి మన తెలంగాణ బిడ్డ సాకలి ఐలమ్మ అని కొనియాడారు. ఈ కార్యక్రమంలో మండల రజక సంఘం అధ్యక్షుడు నల్లూరి అశోక్,ప్రధాన కార్యదర్శి కుదురుపాక నరేష్,మల్లేష్,కొమురయ్య,చందు, రాజన్న, సభ్యులు పాల్గొన్నారు

# కడెం ప్రాజెక్టు వరదలో కొట్టుకుపోయిన గంగాధర్ కుటుంబానికి 5 లక్షల చెక్కు పంపిణీ


**ప్రభుత్వంచె ఆర్థిక సహాయం అందజేయించిన ఎమ్మెల్యే వెడ్మ బొజ్జు పటేల్**



**ఖానాపూర్ సెప్టెంబర్ 10 (ప్రజా జ్యోతి )** ఖానాపూర్ నియోజకవర్గంలోని కడెం ప్రాజెక్టులో కొట్టుకుపోయిన గంగాధర్ కుటుంబానికి 5 లక్షల చెక్కు పంపిణీ ప్రభుత్వ పరంగా కృషి చేసిన ఎమ్మెల్యేబొజ్జు పటేల్ అలాగే ఆ కుటుంబంలో ఔట్సోర్సింగ్ కింద ఉద్యోగం సైతం ఇప్పించడానికి అప్పట్లోనే బొజ్జుపటేల్ హామీ ఇచ్చారు ఈ మేరకు నిర్మల్ జిల్లా పర్యటనకు విచ్చేసిన తెలంగాణ రాష్ట్ర మంత్రి ఉమ్మడి ఆదిలాబాద్ జిల్లా ఇన్చార్జి జూపల్లి కృష్ణారావు చేతుల మీదుగా
కడెం మండలం కన్నాపూర్ గ్రామానికి చెందిన గంగాధర్ మొన్న కురిసిన భారీ వర్షాల కారణంగా కడెం డ్యాం ప్రాజెక్టు గేట్లు ఎత్తగా ఆరోజు ఆ నీటి ప్రవాహానికి వరదలో కొట్టుకుపోయి ఇప్పటికీ ఆచూకీ దొరకపోవడంతో బుధవారం రాత్రి వారి కుటుంబ సభ్యులకు ప్రభుత్వం ఆర్థిక సహాయంగా 5 లక్షల రూపాయల చెక్కును ఎక్సైజ్ టూరిస్ట్ మంత్రి జూపల్లి కృష్ణారావు నిర్మల్ జిల్లా కలెక్టర్ కార్యాలయంలో అందజేశారుఈ సందర్భంగా ఖానాపూర్ ఎమ్మెల్యే బొజ్జు పటేల్ మాట్లాడుతూ భారీగా కురిసిన వర్షాల కారణంగా కడెం ప్రాజెక్టుకు నిండడంతో వరద నీరును దిగువ ప్రాంతానికి పంపే క్రమంలో కడెం డ్యామ్ గేట్లను ఎత్తడంతో ఆ వరద ప్రవాహానికి గంగాధర్ ఆచూకీ దొరకపోవడంతో ప్రభుత్వం నుండి కుటుంబ సభ్యులకు ఈరోజు ఆర్థిక సహాయంగా 5లక్షల రూపాయలను అందజేశామని అలాగే కుటుంబ సభ్యులలో ఒకరికి ఔట్సోర్సింగ్ ఉద్యోగం ఇందిరమ్మ ఇల్లు అందజేసి కుటుంబానికి అండగా నిలుస్తామని అన్నారు ఈ కార్యక్రమంలో మంత్రి జూపల్లి తో పాటు నిర్మల్ ఎమ్మెల్యే బీజేఎల్పి లీడర్ మహేష్ రెడ్డి జిల్లా కలెక్టర్ అభిలాష అభినవ్ అదనపు కలెక్టర్ ఫైజాన్ అహ్మద్ ఆర్డీవో రత్న కళ్యాణి బాధ్యత కుటుంబ సభ్యులు సంబంధితఅధికారులు తదితరులు పాల్గొన్నారు

# భారీ వర్షాలకు దెబ్బతిన్న ప్రాం తాల్లో పునరుద్ధరణ పనులు వేగవంతం చేయాలి

**జిల్లా కలెక్టర్ రాజర్షి షా**
**పునరుద్ధరణ పనుల పై సమీక్ష**



**ఆదిలాబాద్ బ్యూరో, సెప్టెంబర్ 10, (ప్రజా జ్యోతి)** ఆదిలాబాద్ జిల్లాలో ఇటీవల కురిసిన భారీ వర్షాల వల్ల దెబ్బ తిన్న ప్రాంతాలలో అభివృద్ధి, పునరుద్ధరణ పనులను వేగ వంతం చేయాలని జిల్లా కలెక్ట ర్ రాజర్షి షా ఆదేశించారు. కేం ద్ర మంత్రిత్వ శాఖ జారీ చేసిన మార్గదర్శకాలు, మహాత్మా గాంధీ జాతీయ గ్రామీణ ఉపా ధి హామీ పథకం చట్టం ప్రకా రం, వరద ప్రభావిత భూముల పునరుద్ధరణకు అనుమతించ బడిన పనుల్ని చేపట్టేందుకు పి ఆర్ %డ% ఆర్డి శాఖ ప్రత్యేక సూచ నల మేరకు జిల్లా కలెక్టర్ రాజ ర్షి షా బుధవారం ఇసుక కాస్టిం గ్ పై గూగుల్ మీట్ ద్వారా జె డ్పీసీఈఓ, డిఆర్డిఓ, డిపిఓ, ఎంపీడీవో, ఎంపీవో తదితర మండల అధికారులతో వీడి యో కాన్ఫరెన్స్ నిర్వహించి పలు సూచనలు, సలహాలు చేశారు.కేంద్ర గ్రామీణాభివృద్ధి మంత్రిత్వ శాఖ జారీ చేసిన మార్గదర్శకాలు, ఎం జి ఎన్ ఆ ర్ జీఎస్ చట్టం ప్రకారం, ఇటీ వల 2025 ఆగస్టు–సెప్టెంబర్ నెలల్లో రాష్ట్రవ్యాప్తంగా చోటు చేసుకున్న భారీ వర్షాలు, వర దల కారణంగా సాగుకు ఇబ్బం ది కలిగిన భూముల పునరుద్ధ రణ కోసం అనుమతించబడిన పనులను చేపట్టేందుకు ప్రాథ మిక చర్యల నేపథ్యంలో, ఇసు క కాస్టింగ్ , భూముల పునరుద్ధ రణలో అనుసరించవలసిన మార్గదర్శకాలను అధికారులు సమగ్రంగా పాటించాలని సూ చించారు., వరద ప్రభావిత రై తుల భూముల్లో బీడు/వ్యర్థ భూముల అభివృద్ధి, ఇసుక తొలగింపు, చదును చేయడం, ఆకృతి చేయడం వంటి పను లు జాతీయ గ్రామీణ ఉపాధి హామీ పథకం కింద అనుమ తించబడిన కార్యక్రమాలుగా చేపట్టాలన్నారు, వ్యవసాయ శాఖ ధృవీకరణతో లబ్ధిదారుల జాబితాలు, భూ వివరాలు, స ర్వే నంబర్లు తగిన విధంగా సి ద్ధం చేయాలని ఆదేశించారు.
ప్రీ–మెజర్‌మెంట్స్, సంయుక్త తనిఖీలు, గ్రామసభ ఆమోదా లు వంటి ప్రక్రియలు వేగవం తం చేయాలని తెలిపారు. రై తులు ఈ ఖరీఫ్ సీజన్‌కు స మయానికి సాగు ప్రారంభించేం దుకు వీలుగా పనులను త్వరి తగతిన పూర్తి చేయాలని అధి కారులను ఆదేశించారు. ఈ కా ర్యకలాపాల అమలులో అర్హు లైన రైతులకు మద్దతు ఇవ్వ డం, భూమి ఉత్పాదకతను పు నరుద్ధరించడం, జీవనోపాధి భ ద్రతను నిర్ధారించడం ప్రధాన ల క్ష్యమని స్పష్టం చేశారు. ఈ వీ డియో కాన్ఫరెన్స్ ద్వారా సం బంధిత అధికారులకు స్పష్టమై న దిశానిర్దేశం చేశారు. వర్ష భా దిత ప్రాంతాల్లో రైతులు మళ్లీ సాగు చేసుకునేలా సాంకేతికం గా పరిపాలనా పరంగా అవస రమైన చర్యలు తీసుకోవాలని కలెక్టర్ పునరుద్ఘాటించారు. వ రదల కారణంగా ఇసుక మేట లతో నిండిపోయిన భూముల పునరుద్ధరణ లోఅదిలాబాద్ జిల్లాలో ఇటీవల భారీ వర్షాలు, వరదల కారణంగా పలు మం డలాల్లో పంట భూములు ఇ సుకతో నిండిపోవడం, భూమి కోతకు గురవడం, ఇసుక మేట లు ఏర్పడడం వంటి సమస్య లు చోటుచేసుకున్నాయి. రై తులకు కలిగిన నష్టాన్ని నివా రించేందుకు, భూములను మ ళ్లీ సాగుకు అనుకూలంగా మా ర్చేందుకు ఇసుక ల్యాండ్ డెవ లప్‌మెంట్ పనులు ఎం జి ఎన్ ఆర్ ఈ జి ఎస్ నిబంధనల ప్ర కారం చేపట్టేందుకు జిల్లా యం త్రాంగం చర్యలు చేపట్టింది. అ దిలాబాద్ రూరల్, భోరజ్, జైన థ్, గుడిహత్నూర్, ఇచ్చోడ, సి రికొండ, నేరడిగొండ మండలా ల్లో పరిమాణాన్ని అంచనా వే యడానికి (ప్రీ మెజర్‌మెంట్స్) వ్యవసాయ అధికారితో పాటు ఎం పిడిఓ, ఏపిఓ, ఈసీ, టిఏ సంయుక్త తనిఖీని నిర్వహిం చాలని ఈ నెల 12 నుండి 20 వ తేదీ వరకు ఉమ్మడి త నిఖీ పూర్తయిన తర్వాత, పం చాయతీ కార్యదర్శి ల్యాండ్ డె వలప్‌మెంట్ ఫార్మాట్‌ను పూ రించాలన్నారు. దీని ఆధారం గా, టెక్నికల్ అసిస్టెంట్ అంచ నాను సిద్ధం చేయడం జరుగు తుందని, ఎం జి ఎన్ ఆర్ ఈ జి ఎస్ చట్టం ద్వారా నిర్దేశించ బడిన విధంగా లబ్ధిదారుల వా రీగా ప్రతిపాదిత పనులను సం బంధిత గ్రామసభలలో ఆమో దించి, పనులు చేపట్టాలని ఆ న్నారు.ఈ గూగుల్ మీట్ లో సీ ఈఓ జితేందర్ రెడ్డి, డిఆర్ డి ఓ రవిందర్, సంబధిత అధికా రులు, తదితరులు పాల్గొన్నా రు.

# తాత్కాలికంగా విధులు బహిష్కరించి మున్సిపల్ కార్పొరేషన్ ఆఫీస్ వద్ద బైఠాయించిన కాంట్రాక్ట్ కార్మికులు

### తాము పనిచేస్తున్న చేయనట్టుగా దొంగతనంగా కార్మికుల ఫోటోలు తీసి బద్నాం చేస్తున్నారని ఆవేదన



మంచిర్యాల 10,సెప్టెంబర్ (ప్రజాజ్యోతి ): మంచిర్యాల మున్సిపల్ కార్పొరేషన్ కార్మికులందరూ బుధవారం తాత్కాలికంగా విధులు బహిష్కరించి మున్సిపల్ ఆఫీస్ లో బైఠాయించారు. తెలంగాణ మున్సిపల్ కాంట్రాక్ట్ కార్మిక సంఘం ఆధ్వర్యంలో మంచిర్యాల మున్సిపాలిటీ కార్పొరేషన్ లో పనిచేస్తున్న కార్మికులను కొందరు గా నీళ్లు తాగేటప్పుడు , టిఫిన్ చేసి అలాగే టీలు తాగేటప్పుడు దొంగతనం గా గుర్తు తెలియని వ్యక్తి వచ్చి కార్మికుల ఫోటోలు తీస్తున్నారని, అలాగే ఒక రోడ్డు నుంచి మరొక రోడ్డు దాటుతున్న కార్మికుల ఫోటోలు తీసి ఈ కార్మికులు పనిచేయడం లేదని శానిటరీ ఇన్స్పెక్టర్ కు ఫోటోలు పంపించారని కార్మికులు తెలిపారు . నేడు పదిమంది కార్మికుల ఫోటోలు తీశారని, రేపు 100 మంది కార్మికుల ఫోటోలు తీస్తారని కావున దానివల్ల కార్మికులు నష్టపోతారని, దానికిగాను కార్మికులు ఎంత పని చేసినా కూడా రెండు నిమిషాలు విశ్రాంతి తీసుకున్న సమయంలో ఫోటోలు తీయడం కార్మికులందరూ నిరాశకు గురై సానిటేషన్ కార్మికులు పనిచేయడం లేదని భావన ప్రతి ఒక్కరికి కలుగుతుందని ఆవేదన వక్తం చేశారు మరి కార్మికులు ఎంత పని చేసినా కూడా రోడ్డుపైన చెత్త తీసిన వెంటనే మళ్లీ వేయడం జరుగుతుందని, కావున అలా రోడ్డుపైన చెత్త వేసిన వారి పైన కూడా చర్య తీసుకోవాలని డిమాండ్ చేశారు .

ఇకపై అలాగా జరుగకుండా చర్యలు తీసుకుంటాము:

శానిటరీ ఇన్స్పెక్టర్ వైకుంఠం

బుధవారం ఉదయం మున్సిపల్ కార్మికులు విధులు బహిష్కరించారని తెలిసిన వెంటనే శానిటరీ ఇన్స్పెక్టర్ వైకుంఠం వెంటనే స్పందించి మున్సిపల్ ఆఫీసులో ఉన్న కార్మికుల వద్దకు వచ్చి సమస్యను అడిగి తెలుసుకున్నారు. ఇకనుంచి ఏ ఒక్కరు కూడా ఫోటోలు తీయకుండా చూసుకుంటానని కార్మికులందరూ కరెక్ట్ సమయం పాటించి సానిటేషన్ విభాగంలో వస్తున్నటువంటి ఫిర్యాదులకు తిప్పి కొట్టేలాగా ప్రతి ఒక్కరు తమ విధులు సక్రమంగా నిర్వర్తించుకోవాలని డ్యూటీలో పర్మిషన్ లేకుండా ఇంటికి వెళ్లిన అట్టి వారిపై చర్య తీసుకుంటామని శానిటరీ ఇన్స్పెక్టర్ చెప్పారు .అలాగ కార్మికులలో చాలామందికి ఈపీఎఫ్ లలో తప్పులు ఉన్నందున వాటి గురించి కూడా శానిటరీ ఇన్స్పెక్టర్ కు విన్నవించారు . కార్మికులకు ఇచ్చేటువంటి గ్లౌస్లు గాని కాలువలో దిగి పని చేసే వారికి బూట్లు గాని తమ జవాన్లను అడిగి తీసుకోగలారని తెలిపారు.

# సమయపాలన పాటించని ప్రభుత్వ ఉపాధ్యాయులపై చర్యలు తీసుకోవాలి

**జీపిఎస్ సిగ్నల్స్ ని కూని చేస్తున్న ఆశ్రమ పాఠశాలల ఉపాధ్యాయులు**

**డివైఎఫ్ఐ జిల్లా అధ్యక్షులు టికనంద్**



వాంకిడి, సెప్టెంబర్10( ప్రజా జ్యోతి)విద్యార్థులను విద్యార్థుల భవిష్యత్తును తీర్చిదిద్దాల్సిన ఉపాధ్యాయులే పాఠశాలలకు గైర్హాజరు అవుతున్నారని డివైఎఫ్ఐ జిల్లా అధ్యక్షులు టికనాంథ్ అన్నారు

రాష్ట్ర ప్రభుత్వం నుండి లక్షల్లో వేతనాలు తీసుకుంటూ విద్యార్థులకు పాఠాలు నేర్పాల్సిన ఉపాధ్యాయులు పాఠశాలలో సమయపాలన పాటించకుండా విధులకు గైర్హాజరు అవుతున్నారు అని దింతో విద్యార్థులు చదువు పరంగ తీవ్ర నష్టపోతున్నారు అన్నారు ఎంతో ఆశలతో తల్లితండ్రులు విద్యార్థులకు పాఠశాలకు పంపిస్తారు కానీ వారికి సరైన విద్యను అందించడంలో ఉపాధ్యాయులు విఫలమవుతున్నారు. ఆసిఫాబాద్ మండలము ఆసిఫాబాద్ స్కూల్ కంప్లక్స్ పరిధి లోని చింతగుడ పాఠశాల ఉపాధ్యాయులు ఎలాంటి అనుమతులు లేకుండా విధులకు హాజరు కాలేదు . మోవడ్ ఆశ్రమ పాఠశాల కాంప్లెక్స్ పరిధిలోని బనర్ గొంది ఉపాధ్యాయులు మధ్యాహ్నం సమయంలో పాఠశాల లో లేకపోవడంతో విద్యార్థులు ఇంటి దారి పట్టారు ప్రభుత్వం నుండి వేతనాలు తీసుకుంటూ. విద్యార్థులకు సరైన విద్యను అందించడంలో పూర్తిగా విఫలమవుతున్నారు గైర్హాజరవుతున్న ఉపాధ్యాయులపై జిల్లా విద్యాశాఖ అధికారి మరియు ఆశ్రమ పాఠశాలలో గైర్హాజర అవుతూ సమయపాలన పాటించనీ ఉపాధ్యాయులపై డీ టీ డి ఓ చర్యలు తీసుకోవాలని భారత ప్రజాతంత్ర యువజన సమాఖ్య డివైఎఫ్ఐ గా డిమాండ్ చేస్తున్నము లేని పక్షంలో విద్యార్థులను మరియు విద్యార్థుల తల్లిదండ్రులని కలిసి ఆందోళన చేస్తామని హెచ్చరించారు.

# ఘనంగా చాకలి ఐలమ్మ 40 వ వర్ధంతి..



బెజ్జూర్ సెప్టెంబర్ 10(ప్రజాజ్యోతి): కొము రం భీం జిల్లా బెజ్జూర్ మండల కేంద్రంలోని వీరనారి చాకలి ఐలమ్మ గారి చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించి 40 వ వర్ధంతి ఘనంగా నిర్వహించారు.దొపిడి వ్యవస్థను మొక్కవోని ధైర్యంతో రోకలి బండ చేతబూని గూండాలను తరమి కొట్టింది. కాలినడకన వెళ్లి దొరకు సవాలు విసిరింది. అలాగే 90 ఎకరాల దొర భూమిని కూడా ప్రజలకు పంచారు. ఐలమ్మ భూపోరాటంతో మొదలుకొని సాయుధ పోరాటం చివరి వరకు నాలుగు వేలమంది ఉత్పత్తి కులాల వారు అమరులయ్యారు. 10 లక్షల ఎకరాల భూమి పంపకం జరిగింది. ప్రజా పోరాటాలకు స్ఫూర్తిగా నిలిచింది అన్నారు.ఈ కార్యక్రమంలో పొన్న వెంకటేష్, పొన్న రాకేష్, కడ ముంత రాకేష్, పొన్న కార్తిక్, దేవనపల్లి నవీన్, శ్రీరామ శేఖర్, డాక్టర్ఇబ్రహీం, mdసౌఖత?న్, పోల్క వెంకటేష్, కొండ్రా తిరుపతి, పాల్గొన్నారు...

# వీరనారి చాకలి ఐలమ్మ స్ఫూర్తితో జిల్లా అభివృద్ధికి కృషి చేద్దాం

**జిల్లా కలెక్టర్ వెంకటేష్ ధోత్రే**









కొమరం భీం జిల్లా ప్రతినిధి సెప్టెంబర్10 ప్రజా జ్యోతి వీరనారి చాకలి ఐలమ్మ స్ఫూర్తితో జిల్లా అభివృద్ధికి సమన్వయంతో కృషి చేద్దామని కొమరం భీమ్ జిల్లా కలెక్టర్ వెంకటేష్ దోత్రే అన్నారు కొమురం భీం ఆసిఫాబాద్ జిల్లా కేంద్రంలోని సమీకృత జిల్లా కలెక్టరేట్ భవన సమావేశం మందిరంలో జిల్లా వెనుకబడిన తరగతుల సంక్షేమ శాఖ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన చాకలి ఐలమ్మ వర్ధంతి వేడుకలకు ఆసిఫాబాద్ నియోజకవర్గ శాసనసభ్యులు కోవ లక్ష్మి, రజక సంఘం, వెనుకబడిన తరగతుల సంక్షేమ సంఘాల ప్రతినిధులతో కలిసి హాజరై ఐలమ్మ చిత్రపటానికి పూలమాల వేసి ఘనంగా నివాళులు అర్పించారు సందర్భంగా కొమురం భీం జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ తొలితరం తెలంగాణ సాయుధ పోరాట యోధురాలు, భూమి కోసం, భుక్తి కోసం, వెట్టి చాకిరీ నుండి విముక్తి కోసం అహర్నిశలు పోరాడిన వీర వనిత చాకలి ఐలమ్మ అని అన్నారు. భూస్వాములకు, రజాకార్లకు వ్యతిరేకంగా పోరాడిన ధైర్యశాలి అని, ఐలమ్మ చూపిన ధైర్యం ఎంతోమందికి స్ఫూర్తిదాయకమని అన్నారు. జిల్లా కేంద్రంలో చాకలి ఐలమ్మను స్మరిస్తూ కమ్యూనిటీ హాల్, చాకలి ఐలమ్మ విగ్రహ ఏర్పాటుకు ప్రభుత్వానికి నివేదిక ఇస్తామని తెలిపారు. చాకలి ఐలమ్మ స్ఫూర్తితో అధికారులు, ప్రజా ప్రతినిధులు సమన్వయంతో జిల్లా అభివృద్ధికి కృషి చేయాలని తెలిపారు కార్యక్రమంలో జిల్లా వెనుకబడిన తరగతుల సంక్షేమ శాఖ అధికారి సజీవన్, జిల్లా సంక్షేమ శాఖ అధికారి భాస్కర్, ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘం అధ్యక్షులు అలీబిన్ అహ్మద్ జిల్లా రజక సంఘం అధ్యక్షులు కదతల మల్లయ్య, సంఘ ప్రతినిధులు కొండపల్లి భూమయ్య, రాజేందర్, బి.సి. సంక్షేమ సంఘం ప్రతినిధులు సంబంధిత శాఖల అధికారులు తదితరులు పాల్గొన్నారు

# విశ్రాంత ఉద్యోగుల నూతన కార్యవర్గం ఎన్నిక.



జన్నారం,సెప్టెంబర్10(ప్రజాజ్యోతి) జన్నారం మండల కేంద్రంలోని ప్రభుత్వ విశ్రాంతి ఉద్యోగుల భవనంలో బుధవారం రోజున మండల విశ్రాంత ఉద్యోగుల నూతన కార్యవర్గాన్ని జిల్లా అధ్యక్షుడు కృష్ణ, కార్యదర్శి జగన్ ల ఆధ్వర్యంలో ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. సంఘం అధ్యక్షుడిగా అడ్డగూరి భూమన్న ,సెక్రటరీగా యాద పుల్లయ్య, కోశాధికారిగా పూదూరి రాజయ్య, అసోసియేట్ అధ్యక్షులుగా దుర్గాప్రసాద్, సహా అధ్యక్షుడుగా బుచ్చయ్య, వైస్ ప్రెసిడెంట్ గా శారద, జాయింట్ సెక్రటరీగా లచ్చన్న ,ఆర్గనైజింగ్ సెక్రటరీగా ఎం భాస్కర్, పబ్లిక్ సెక్రటరీగా చరణ్ దాస్ లను ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. ఎన్నికల అధికారులుగా పాపారావు తిరుపతి తెలుగు వ్యవహరించగా పరిశీలకులుగా సత్యనారాయణ వ్యవహరించారు. ఈ సందర్భంగా నూతన అధ్యక్షుడు అడ్డగురి భూమన్న మాట్లాడుతూ విశ్రాంత ఉద్యోగులము ఐక్యమత్యంగా ఉండి సమస్యల పరిష్కారానికి కలిసికట్టుగా కృషి చేద్దామని అన్నారు.

# రత్నం ప్రదీప్ ఆధ్వర్యంలో చిన్నారి అక్షిత కి చేయూత

## మిత్రుల సహాయంతో అక్షిత కు 40 వేల రూపాయల ఆర్థిక సహాయం అందజేత



**కాసిపేట సెప్టెంబర్ 10 (ప్రజా జ్యోతి)** కాసిపేట మండల కేంద్రంలోని ముత్యంపల్లి గ్రామానికి చెందిన సొప్పరి రాజన్న %ం/శీ% బాలయ్య ల చిన్న కూతురు అక్షిత ను ఈనెల 5వ తేదీ శుక్రవారం వీధి కుక్కలు దాడి చేసిన విషయం అందరికీ తెలిసిందే అక్షిత ప్రాణాపాయం నుంచి తప్పించుకున్నప్పటికీ తీవ్ర గాయాలు అయి శాస్త్ర చికిత్స అవసరమై జిల్లా కేంద్రంలోని ఆస్పత్రిలో శాస్త్ర చికిత్స చేసుకోగా అక్షిత కుటుంబానికి తమ వంతు ఆర్థిక సాయం అందించాలనే ఆలోచనతో కాంగ్రెస్ పార్టీ కాసిపేట మండల అధ్యక్షులు రత్నం ప్రదీప్ సామజిక మధ్యమాలలో తన వంతు ఆర్థిక సహాయాన్ని ప్రకటించి చిన్నారి కి మన వంతు గా సహాయం చేద్దాం అని ఎవరికి తోచినంత వారు చేయూతనివ్వాలనే సందేశం గ్రూపులలో ప్రచురించడంతో సానుకూలంగా స్పందించిన సన్నిహితులు ముందుకు వచ్చి తమకు తోచినంత సహాయం అందించడంతో జమ అయిన మొత్తం 40 వేల రూపాయలను బుధవారం అక్షిత కుటుంబానికి తన సన్నిహితులతో కలిసి అందజేశారు అనంతరం మండల అధ్యక్షులు రత్నం ప్రదీప్ మాట్లాడుతు ఒక మాట తో మంచి మనసుతో ముందుకు వచ్చి ఆర్థిక సాయం అందజేసిన అందరికీ ధన్యవాదాలు తెలిపారు

ఈ కార్యక్రమంలో సహాయం చేసిన దాతలు మండల కాంగ్రెస్ నాయకులు, తదితరులు, పాల్గొన్నారు.

# హెచ్ఐవీ ,ఎయిడ్స్, ఎస్టిఐ వ్యాప్తి, వ్యాధి నిర్మూలనకు తగు జాగ్రత్తలను తీసుకోవాలి

## జిల్లా వైద్య అండ్ ఆరోగ్య అధికారి డాక్టర్ అనిత



**మంచిర్యాల 10,సెప్టెంబర్ (ప్రజాజ్యోతి ):** మంచిర్యాల జిల్లాలో హెచ్ఐవీ /ఎయిడ్స్, ఎస్టిఐ వ్యాప్తి, వ్యాధి నిర్మూలనకు తగు జాగ్రత్తలను తీసుకోవాలని జిల్లా వైద్య అండ్ ఆరోగ్య అధికారి డాక్టర్ అనిత అన్నారు. మంచిర్యాల జిల్లా సమగ్ర ఎచ్ఐవి, ఎస్టిఐ నివారణ యూనిట్ దిశ ఆధ్వర్యం లో బుధవారం ఐడిఓ సి లో నిర్వహించిన అవగాహన కార్యక్రమంలో జిల్లా వైద్య అండ్ ఆరోగ్య అధికారి డాక్టర్ అనిత, జిల్లా ఎయిడ్స్ నివారణ అధికారి డాక్టర్ సుధాకర్ నాయక్ , జిల్లా సంక్షేమ అధికారి రౌస్ ఖాన్, సర్ సీనియర్ సిడిపిఓ శ్రీమతి మనోరమ లు పాల్గొన్నారు . హెచ్ఐవీ నిర్మూలనకు ట్రిపుల్ 95 లక్ష్యాన్ని ఉధేశించి. సూపర్వైజర్ లా సపోర్ట్ ని ఉధేశించి మాట్లాడారు . హెచ్ఐవీ /ఎయిడ్స్, ఎస్టిఐ వ్యాప్తి, వ్యాధి నిర్మూలనకు తీసుకో వలసిన జాగ్రత్తలను , అపోహల గూర్చి క్షుణ్ణంగా వివరించారు. అలాగే అంగన్ వాడీ సూపర్వైజర్ ల కు బాధ్యత లు,సూచనలు మార్గదర్శకాలు ఇచ్చారు. ఈ కార్యక్రమం లో డెమో వెంకటేశ్వర్లు, సీహెచ్వో నామ్దేవ్, కె.వెంకటేశ్వర్లు దిశ ప్రోగ్రామ్ మేనేజర్ నీలిమ, సర్వీసెస్ అధికారి రాజేష్, డీఎండీవో సంతోష్, క్షయ జిల్లా కోఆర్డినేటర్ సురేందర్ , జిల్లా ఎపిడెమియాలజిస్ట్ సుమన్, అసిస్టెంట్ స్టాటిస్టికల్ ఆఫీసర్, స్నేహ, చేతన ఎన్జీవో ప్రాజెక్ట్ మేనేజర్లు, జిఎన్ఎంలు, ఔట్రీచ్ కార్మికులు, లింకు సూపర్వైజర్ శ్రీకాంత్, సఖి సురక్షా కేంద్రం ప్రాజెక్ట్ మేనేజర్ సఖి సెంటర్ సిబ్బంది పాల్గొన్నారు. చివరగా హెచ్ఐవి ఎయిడ్స్కు సంబంధించి అవగాహన కరపత్రాలను కూడా ఈ సందర్భంగా విడుదల చేశారు .

# ఆర్కే -6 గని 5 స్టార్ రేటింగ్ , 55వ రక్షణ వారవోత్సవాలలో ఫస్ట్ ఎయిడ్ లో మొదటి బహుమతి అందుకోవడం ఎంతో సంతోషంగా ఉంది

## గని మేనేజర్ కాదాసి శ్రీనివాసు





**మంచిర్యాల 10,సెప్టెంబర్ (ప్రజాజ్యోతి ):** శ్రీరాంపూర్ ఏరియాలోని మన ఆర్కే -6 గని 5 స్టార్ రేటింగ్ లో ఎంపిక కావడం, అలాగే 55వ రక్షణ వారవోత్సవాలలో భాగంగా ఫస్ట్ ఎయిడ్ లో మొదటి బహుమతి అందుకోవడం ఎంతో సంతోషంగా ఉందని గని మేనేజర్ కాదాసి శ్రీనివాసు అన్నారు. కేంద్ర బొగ్గు గనుల మంత్రిత్వ శాఖ ఆధ్వర్యంలో స్టార్ రేటింగ్ తనిఖీ బృందం అధికారులు 2023-24 కు గాను ఆర్కే -6 గనిని సందర్శించారు. 5 స్టార్ రేటింగ్ లో ఆర్కే -6 గని విశిష్ట జాతీయ బహుమతికి ఎంపిక చేసిన సందర్భంగా బుధవారం గని ఆవరణలో అభినందన సభను నిర్వహించారు. ఈ బహుమతిని కేంద్ర బొగ్గు గనుల శాఖ మంత్రి చేతుల మీదుగా సంస్థ సీఎండీ ఎన్ బలరాం, శ్రీరాంపూర్ ఏరియా జనరల్ మేనేజర్ ఎం శ్రీనివాస్, ఆర్కే -5 అండ్ 6 గ్రూప్ ఏజెంట్ ఎన్ శ్రీధర్ లు ఆ బహు మతిని తీసుకున్నారు. ఈ అభినందన సభలో గని మేనేజర్ మాట్లాడుతూ, 5 స్టార్ రేటింగ్ కు ఎంపిక కావడం, రక్షణ వారవోత్సవాలలో ఫస్ట్ ఎయిడ్ విభాగంలో మొదటి బహుమతిని అందుకోవడానికి కృషి చేసిన గని అధికారులకు, ఉద్యోగులకు, అన్ని యూనియన్ నాయకులకు ఈ సందర్భంగా శుభాకాంక్షలు, ధన్యవాదాలు తెలిపారు. అదేవి ధంగా ఇది ప్రతి ఒక్కరి విజయమని గని మేనేజర్ అన్నారు. ఈ అభినందన సభ కార్యక్రమంలో డీజీఎం ఆర్ నరసయ్య, ఫిట్ ఇంజనీరు శ్రీకాంత్ యాదవ్, సీనియర్ పర్సనల్ ఆఫీసర్ ఇన్ సురేందర్, సర్వేయర్ సతీష్, గుర్తింపు సంఘం నాయకులు ఫిట్ సెక్రటరీ రామచందర్, నరసయ్య, సురేష్, కార్యాలయ సిబ్బంది ,ఉద్యోగులు,అధిక సంఖ్య లో పాల్గొని ఈ సభను విజయవంతం చేశారు.

# విద్యార్థులను మంచి పౌరులుగా తీర్చిదిద్దడంలో గురువుల పాత్ర కీలకం







## జిల్లా కలెక్టర్ వెంకటేష్ దోత్రే

**కొమురం భీం జిల్లా ప్రతినిధి సెప్టెంబర్ 10 ప్రజా జ్యోతి** విద్యార్థులను మంచి పౌరులుగా తీర్చిదిద్దడంలో గురువుల పాత్ర కీలకమైనదని కొమురం భీం జిల్లా కలెక్టర్ వెంకటేష్ ధోత్రే అన్నారు సర్వేపల్లి రాధాకృష్ణన్ జయంతిని పురస్కరించుకొని కొమురం భీం ఆసిఫాబాద్ జిల్లా కేంద్రంలోని సమీకృత జిల్లా కలెక్టరేట్ భవన సమావేశ మందిరంలో ఉపాధ్యాయుల దినోత్సవం సందర్భంగా విద్యాశాఖ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన కార్యక్రమానికి జిల్లా అదనపు కలెక్టర్ (స్థానిక సంస్థలు), జిల్లా ఇన్చార్జి విద్యాశాఖ అధికారి దీపక్ తివారి, ఆసిఫాబాద్ నియోజకవర్గ శాసనసభ్యులు కోవ లక్ష్మి లతో కలిసి హాజరై సర్వేపల్లి రాధాకృష్ణ చిత్రపటం వద్ద జ్యోతిని వెలిగించి పూలమాలలు వేసి ఘనంగా నివాళులు అర్పించారు సందర్భంగా కొమరం భీమ్ జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ దేశ భవిష్యత్తు విద్యార్థులతో ముడిపడి ఉందని విద్యార్థులను మంచి పౌరులుగా తీర్చిదిద్దడంలో ఉపాధ్యాయుల పాత్ర కీలకమైనదని తెలిపారు. ఒక అధికారిగా సమాజంలో మార్పు చేయలేనిది ఉపాధ్యాయులు చేయగలరని తెలిపారు కొమురం భీం ఆసిఫాబాద్ జిల్లాలో భౌగోళిక పరిస్థితుల దృష్ట్యా మారుమూల గ్రామాలలో ఉపాధ్యాయులు విద్యార్థులకు పాఠాలు బోధిస్తున్నారని ఉపాధ్యాయులు అంకితభావంతో పనిచేస్తున్నారని తెలిపారు. ప్రభుత్వం పాఠశాలలలో అనేక మౌలిక వసతులు కల్పిస్తుందని, అన్ని ప్రభుత్వ పాఠశాలలను అభివృద్ధి చేస్తూ త్రాగునీరు, విద్యుత్, మూత్రశాలలు, ప్రహరీ గోడ ఇతర సదుపాయాలు కల్పించి నాణ్యమైన విద్య అందించడం జరుగుతుందని తెలిపారు. జిల్లాలో 10 వ తరగతి వార్షిక ఫలితాలలో పురోగతి సాధించాలని, పాఠశాలలలో విద్యార్థుల హాజరు 100 శాతం ఉండేలా ఉపాధ్యాయులు కృషి చేయాలని తెలిపారు. ఉపాధ్యాయుల సమస్యల పరిష్కారంపై ప్రభుత్వానికి నివేదిస్తామని తెలిపారు. ఉత్తమ సేవలు అందించిన 4 మంది పి.జి. ప్రధానోపాధ్యాయులు, 22 మంది స్కూల్ అసిస్టెంట్లు, 14 మంది ఎస్.జి.టి. లు, 3 కస్తూరిబా గాంధీ విద్యాలయాల ఉపాధ్యాయులు, 2 ఈ.ఆర్.పి. లు, 13 గిరిజన సంక్షేమ శాఖ ఉపాధ్యాయులను శాలువాలతో సన్మానించి జ్ఞాపికలు అందజేశారు

కార్యక్రమంలో జిల్లా వెనుకబడిన తరగతుల సంక్షేమ శాఖ అధికారి సజీవన్, జిల్లా సంక్షేమ శాఖ అధికారి ఆడెపు భాస్కర్, జిల్లా విద్యాశాఖ అధికారి ఉదయ్ బాబు, ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘం అధ్యక్షులు అలీబిన్ అహ్మద్, మండల విద్యాశాఖ అధికారులు ప్రధానోపాధ్యాయులు ఉపాధ్యాయులు, సంబంధిత అధికారులు తదితరులు పాల్గొన్నారు













# సింగరేణి ఎస్టిపిపి ని దేశంలోనే అత్యుత్తమ ప్లాంట్ గా నిలబెట్టాలి







**సింగరేణి డైరెక్టర్ (ఈఅండ్ ఎం) ఎం. తిరుమల రావు**

**ఎస్టిపిపి లో సింగరేణి డైరెక్టర్ (ఈఅండ్ ఎం) పర్యటన**

**మంచిర్యాల 10,సెప్టెంబర్ (ప్రజాజ్యోతి )** మున్ముందు కూడా ప్లాంటు ఉత్పత్తి, ఉత్పాదకతను ఇలాగే కొనసాగించాలని, దేశంలోనే అత్యుత్తమ ప్లాంట్ గా సింగరేణి ఎస్టిపిపి ని నిలబెట్టాలని సింగరేణి డైరెక్టర్ (ఈ అండ్ ఎం) ఎం. తిరుమల రావు అధికారులను ఆదేశించారు.సింగరేణి థర్మల్ పవర్ ప్లాంట్ ను సింగరేణి డైరెక్టర్ (ఈ అండ్ ఎం) ఎం. తిరుమల రావు భుధవారం సందర్శించారు . డైరెక్టర్ కు ఈడి ఎస్టిపిపి సిహెచ్ చిరంజీవి , జిఎం ఎస్టిపిపి కె శ్రీనివాసులు కలిసి పూల మొక్కను అందించి స్వాగతం పలికారు. అనంతరం ప్లాంట్ పరిసరాలలో మొక్కను నాటారు . సాయంత్రం 3 గంటలకు పరిపాలన భవనంలో గల కాన్ఫరెన్స్ హాల్ లో అధికారులు, ఉద్యోగులతో ఏర్పాటు చేసిన సమావేశంలో డైరెక్టర్ (ఈ%డ%ఎం) ఎం. తిరుమల రావు పాల్గొన్నారు . ఈ సమావేశంలో అధికారులు ప్లాంటుకు సంబంధించిన వివరాలను , ప్లాంటు పనితీరు, విద్యుత్ ఉత్పత్తి వంటి వివరాలను తెలియజేశారు . డైరెక్టర్ గా నియమితులై మొదటిసారి ప్లాంటుకి వచ్చిన సందర్భంగా ఈడి ఎస్టిపిపి సిహెచ్ చిరంజీవి , జిఎం ఎస్టిపిపి కె శ్రీనివాసులులు కలిసి డైరెక్టర్ (ఈ అండ్ ఎం) ఎం. తిరుమల రావు కు మొక్కను బహుకరించి, శాలువ తో ఘనంగా సన్మానించారు . ఈసందర్భంగా కార్మిక సంఘం తరుపున సత్యనారాయణ , పర్శయ్య , ఇతర సభ్యులు కూడా డైరెక్టర్ ను సన్మానించారు. ఎస్సి, ఎస్టి ఉద్యోగ సంఘాల సభ్యులు కే వెంకటయ్య, పులి సురేష్, పంతులా , తిరుమల్ ఇతర సభ్యులు డైరెక్టర్ ను సన్మానించగా, బిసి ఉద్యోగ సంఘం తరుపున కేవి శ్రీనివాస్ , విజయ్ ఇతర సభ్యులు డైరెక్టర్ ను సన్మానించారు. ఈ సందర్భంగా డైరెక్టర్ (ఈ%డ%ఎం) ఎం. తిరుమల రావు మాట్లాడుతూ, ప్లాంటు నిర్వహణ బాగుందని తెలియజేస్తూ, 1%ఇ%800 ఎం. డబ్లు ప్లాంటు పనులు నిర్ణిత సమయంలో పూర్తీ చేయాలనీ ఆదేశించారు. ఇటీవల ప్లాంట్ కు వచ్చిన అవార్డుల పట్ల సంతోషం వ్యక్తం చేస్తూ, ఉద్యోగులను అభినందించారు. ఈ కార్యక్రమంలో ఎస్టిపిపి ఈడి సిహెచ్. చిరంజీవి , ఎస్వోటు డైరెక్టర్ ఎస్వి రామ మూర్తి గారు, జిఎం ఎస్టిపిపి కె శ్రీనివాసులు, జిఎం (పిసిఎస్) ఎం. నరసింహ రావు , ఏఐటియుసి పిట్ సెక్రెటరి సత్యనారాయణ , సీఎంఓఏఐ బ్రాంచ్ బ్రాంచ్ ప్రెసిడెంట్ సముద్రాల శ్రీనివాస్ , ఏజిఎం (ఫైనాన్స్) మురలీధర్ , ఎజీఎం(ఈ %డ% ఎం) మదన్ మోహన్ , ఎజీఎం (ఈ %డ% ఎం) ఎస్ శ్రీనివాస్, డీజీఎం (సివిల్) అజజుల్ల ఖాన్ , డీజీఎం(ఈ%డ%ఎం) డి పంతులా , డీజీఎం (పర్సనల్) డి కిరణ్ బాబు , మేనేజర్ ఫారెస్ట్ చంద్రమణి , ఇతర అధికారులు , ఉద్యోగులు పాల్గొన్నారు.

# సిపిఎం పార్టీ ఆధ్వర్యంలో ఘనంగా చాకలి ఐలమ్మ వర్ధంతి

**తాండూర్ సెప్టెంబర్ 10 (ప్రజాజ్యోతి)** తెలంగాణ రైతాంగ సాయుధ పోరాటయోధురాలు చిట్యాల ఐలమ్మ వర్ధంతి సందర్భంగా తాండూర్ ఐబి కేంద్రంలో%జూవీ% పార్టీ ఆధ్వర్యంలో ఐలమ్మ ఫోటోకు పూలమాలలు వేసి ఘనంగా వర్ధంతి జరపడం జరిగింది. ఈ సందర్భంగా సిపిఐ పార్టీ మండల కార్యదర్శి దాగం రాజారాం మాట్లాడుతూ

తెలంగాణ ప్రాంతంలో కొనసాగిన వెట్టి చాకిరి విముక్తి, దున్నే వారిదే భూమి అనే నినాదంతో సాగిన తెలంగాణ రైతాంగ సాయుధ పోరాటంలో వెట్టిచాకిరిలో మగ్గుతున్న ప్రజలను విముక్తి చేసింది. 10 లక్షల ఎకరాల భూమిని పేదలకు పంచడం జరిగింది. ప్రపంచ స్థాయిలో గుర్తింపు పొందిన ఈ పోరాటం భారతదేశంలో అనేక పోరాటాలకు కేంద్ర బిందువుగా మారింది. నైజాం, రజాకార్ల, దేశ్ ముకుల, భూస్వాముల దుర్మార్గాలపై కమ్యూనిస్టు పార్టీ నాయకత్వంలో ప్రజలు చేసిన పోరాటం అనేక ఫలితాలను ఇవ్వడం జరిగింది.




కానీ ఈ పోరాటంతో సంబంధంలేని బిజెపి మతోన్మాద పార్టీని సాయుధ పోరాట విశిష్టతను, అది సాధించిన ఫలితాలను కనుమరుగు చేయడం కోసం హిందూ, ముస్లింల మధ్య జరిగిన పోరాటంగా చిత్రీకరించేటటు వంటి ప్రయత్నం చేస్తుంది. అదేవిధంగా దేశంలో ప్రజల చేతుల్లో ఉన్న భూములను కార్పొరేట్ సంస్థలకు అప్పగించడం కోసం దొడ్డిదారిన చట్టాలు చేసి అమలు జరుపుతుంది కమ్యూనిస్టుల నాయకత్వాన 3000 గ్రామాలలో గ్రామ స్వరాజ్యాలు సాధించి పెట్టిందన్నారు ఈ పోరాటం ప్రజాస్వామ్యాన్ని కాపాడిందన్నారు. భూ పంపిణీ ద్వారా లక్షలాది మంది పేదలకు భూమిని సాధించి పెట్టిందన్నారు, కుల వివక్షకు వ్యతిరేకంగా పోరాడే ధైర్యాన్ని సాధించిందన్నారు 1946 లోనే మహిళలకు సమాన అవకాశాలు ఇచ్చి మహిళల్ని కథనరంగంలో కార్యో మూకులను చేసి వారిని నాయకత్వ స్థానంలోకి తీసుకువచ్చింది అన్నారు మల్లు స్వరాజ్యం, ఆరుట్ల కమలాదేవి లాంటి వీర నారులను తయారుచేసింది అన్నారు పేదలకు, ముఖ్యంగా మహిళలకు విద్యను సాధించే విషయంలో వయోజన విద్యను ప్రారంభించి లక్షలాది గ్రామాలలో చదువు చెప్పిందన్నారు ఈ పోరాటం ద్వారా అనేకమంది కవులు కళాకారులు ముందుకు వచ్చారని బండి యాదగిరి సుద్దాల హనుమంతు, సి నారాయణరెడ్డి, కాళోజి నారాయణరావు లాంటివారు అనేకమంది సాయిధరైతంగా పోరాటంలో ప్రజలను చైతన్యం చేశారని గుర్తు చేశారు. ఘనమైన చరిత్ర కలిగిన వీర తెలంగాణ సాయుధ రైతాంగ పోరాటాన్ని హిందూ ముస్లింలు గొడవగా వక్రీకరణ చేయాలని భావిస్తున్న బిజెపి, ఆర్ఎస్ఎస్ లకు ఈ పోరాటంతో ఎలాంటి సంబంధం లేదన్నారు విరోచిత తెలంగాణ రైతంగ సాయుధ పోరాటానికి మతం రంగు పులిమితే చరిత్ర ఈనులవుతారని అన్నారు 4000 మంది కమ్యూనిస్టు యోధుల బలిదానమే వీరేచితా సహాయదా రైతంగ పోరాటం అని గుర్తు చేశారు నాడు బ్రిటిష్ సామ్రాజవాదులకు వ్యతిరేకంగా దేశ ప్రజలు పోరాడుతున్న సమయంలో బ్రిటిష్ వారి వంతన చేరిన గాడ్సే సవర్కార్ల వారసులు బిజెపి ఆర్ఎస్ఎస్ సంఘ పరివార్ శక్తులు అన్నారు. ఈ వర్ధంతి సభలో పాల్గొన్న నాయకులు దుర్గం నాన్నయ్య. వేల్పుల శంకర్. బొల్లం రాజేశం. కే బాపు. డి వెంకటేష్. మరియు కార్మికులు పాల్గొన్నారు.

# సానిటేషన్ సిబ్బందికి నిత్యవసర సరుకుల పంపిణీ.



**లక్షెట్టిపేట సెప్టెంబర్ 10,(ప్రజాజ్యోతి )**పురపాలక సంఘం లక్షెట్టిపేట మున్సిపాలిటీ నందు పనిచేస్తున్న నిత్యవసరం సరుకుల పంపిణీ కార్యక్రమం జరిగింది. ఈ కార్యక్రమం లో మునిసిపల్ కమీషనర్ కె. విజయ్ కుమార్, మునిసిపల్ మేనేజర్ కె.రాజశేఖర్, రెవెన్యూ అధికారి టి.రాజశేఖర్, ఎన్విరాన్మెంటల్ ఇంజనీర్ కట్ల రాకేష్, ఇన్చార్జ్ శానిటేషన్ ఇన్స్పెక్టర్ కందుల రాజేష్ గారు, జూనియర్ అసిస్టెంట్లు, ఏంఐఎస్ ఆపరేటర్ – అక్కల వినోద్ కుమార్, జవాన్లు మరియు మునిసిపల్ సిబ్బంది పాల్గొన్నారు.

## లోక్ అదాలత్ను సద్వినియోగం చేసుకోండి




**తాండూర్,సెప్టెంబర్ 10,(ప్రజాజ్యోతి)** జాతీయ లోక్ అదాలత్ను ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని ఎస్ఐ కిరణ్ కుమార్ ఒక ప్రకటనలో తెలిపారు.ఈ నెల 13న జాతీయ లోక్ అదాలత్ నిర్వహించడం జరుగుతుందనితాండూర్మండల ప్రజలకు ఇదొక సువర్ణావకాశమన్నారు. కోర్టుల్లో ఎప్పటి నుంచో ఉన్న కేసులను రాజీ చేసుకుని కొత్త జీవితాన్ని ప్రసాదించేందుకు లోక్ అదాలత్ పనిచేస్తుందని తెలిపారు. క్రిమినల్, సివిల్,కేసులను జాతీయ లోక్ అదాలత్ లో పరిష్కరించుకోవాలని సూచించారు. కక్షిదారులు పూర్తి వివరాల కోసం తాండూర్ పోలీస్ స్టేషన్లో సంప్రదించాలని తెలిపారు.

## ప్రజల సౌకర్యార్థం పుష్కర ఘాట్ల పరిశీలన జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్



**మంచిర్యాల ప్రతినిధి సెప్టెంబర్ 10 ప్రజా జ్యోతి:** 2027 సంవత్సరంలో జరుగనున్న గోదావరి పుష్కరాలనుపురస్కరించుకొని ప్రజల సౌకర్యార్థం పుష్కర ఘాట్లను పరిశీలించడం జరిగిందని జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్ అన్నారు. బుధవారం జిల్లాలోని లక్షెట్టిపేట మండల కేంద్రంలో గల గోదావరి పుష్కర ఘాట్ ను మండల తహసిల్దార్ దిలీప్ కుమార్, మున్సిపల్ కమిషనర్ లతో కలిసి, మంచిర్యాల జిల్లా కేంద్రంలోని కాలేజ్ రోడ్డులో గల గోదావరి నది తీరంలోని పుష్కర్ ఘాట్ ను మండల తహసిల్దార్ రఫతుల్లా తో కలిసి పరిశీలించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ ప్రజలకు ఎలాంటి అసౌకర్యం కలగకుండా గోదావరి నది తీరంలో సౌకర్యాల కల్పన దిశగా పుష్కర ఘాట్ల వద్ద పరిస్థితులను పరిశీలించడం జరుగుతుందని తెలిపారు. గత పుష్కరాలలో గోదావరి నదిలో పుష్కర స్నానం చేసిన భక్తుల సంఖ్య, భక్తుల సౌకర్యార్థం ఏర్పాటు చేసిన స్టాళ్లు, త్రాగునీరు, తాత్కాలిక గదులు, వాహనాల పార్కింగ్ ఇతర ఏర్పాట్ల వివరాలు అధికారులను అడిగి తెలుసుకున్నారు. ప్రభుత్వ ఆదేశాల మేరకు చర్యలు తీసుకోవడం జరుగుతుందని తెలిపారు.ఈ కార్యక్రమంలో సంబంధిత అధికారులు తదితరులు పాల్గొన్నారు.

ప్రజాజ్యోతి ఆదిలాబాద్
11 గురువారం, సెప్టెంబర్ 2025

## తుది జాబితా విడుదల..



**బేజ్జూర్ సెప్టెంబర్ 10 (ప్రజా జ్యోతి)**బీ మండల కేంద్రంలోని మండల పరిషత్ కార్యాలయంలో బుధవారం ఎంపీడీవో ప్రవీణ్ కుమార్ మాట్లాడుతూ ఓటర్ లిస్టు పోలింగ్ స్టేషన్ల వివరాలు జిల్లా కలెక్టర్ రాష్ట్ర ఎన్నికల ఆదేశాల మేరకు తుది జాబితా విడుదల చేశామన్నారు. అన్ని గ్రామ పంచాయతీలలో తుది జాబితాను నోటిస్ బోర్డు అందుబాటులో ఉంచారు. ఈ కార్యక్రమంలో అధికారులు గౌరీ శంకర్. సోహెల్. సిబ్బంది పాల్గొన్నారు

## "మహానది కోల్ ఫీల్డ్స్ లిమిటెడ్" (ఎంసిఎల్ ) స్టడీ టూర్ లో పాల్గొన్న ఎస్ సి ఎంఎల్ యు- ఐఎన్టీయూసీ ప్రతినిధులు



**మంచిర్యాల 10,సెప్టెంబర్ (ప్రజాజ్యోతి ):**మహానది కోల్ మైన్స్ లో సింగరేణి స్టడీ టూర్ సభ్యుల రెండు రోజుల పర్యటన ముగిసింది ఈ టూర్ ద్వారా తాము ఎన్నో విషయాలను తెల్సుకున్నామని సింగరేణి సంస్థ ఆధ్వర్యంలో "మహానది కోల్ ఫీల్డ్స్ లిమిటెడ్" (ఎంసిఎల్ ) కు వెళ్ళిన సింగరేణి కోల్ మైన్స్ లేబర్ యూనియన్ (ఎస్సిఎంఎల్ యు ), ఐఎన్టీయూసీ ప్రతినిధులు సి. త్యాగరాజన్, కాంపల్లి సమ్మయ్య, జెట్టి శంకర్రావు, ఎండి అక్రమ్ లు తెలిపారు రెండు రోజుల పాటు వీరు మహానది కోల్ మైన్స్‌లో అమలవుతున్న నూతన ఉత్తమ విధానాలు, బెస్ట్ ఫాలోయింగ్ సిస్టమ్స్ ను అధ్యయనం చేశారు , వాటి అనుభవాన్ని సింగరేణి సంస్థ లో అభివృద్ధికి ఉపయోగపడేలా, వినియోగించుకునే దిశగా తాము రోజుల స్టడీ టూర్ లో తెలుసుకున్నామని అన్నారు. రెండవ రోజు మహానది కోల్ ఫీల్డ్స్ పర్యటనలో భాగంగా ఒరియంట్ ఏరియాలోని బూందియా%-%హిరాకూడ్ నెంబర్ -1 అండర్‌గ్రౌండ్ గనిని సందర్శించారు. గని మేనేజర్ పంకజ్ కుమార్,ఇతర అధికారు లు వారికీ ఘన స్వాగతం పలికి, గని చరిత్ర, ప్రస్తుత స్థితిగతులను వివరించారు. 1980లో గని ప్రారంభం అయిందని, మొత్తం కార్మికులు 604, కాంట్రాక్ట్ వర్కర్స్ 65, నడుస్తున్న ఎల్ ఎచ్ డి .మిషన్లు 6, రోజువారీ ఉత్పత్తి 700 టన్నులని తెలిపారు .కోల్ గ్రేడ్ జి -14, ఓవరాల్ అల్ మాన్ షిఫ్ట్ 1.8, ఒక్క టన్ను ఉత్పత్తి వ్యయం 8 వేల 658అని వివరించారు . అలాగే సాంబలేశ్వరి ఓపెన్‌కాస్ట్ మైన్ ముఖ్యాంశాలను కూడా తెలిపారు పర్మినెంట్ కార్మికులు 600 మంది కాగా అందులో 37 మహిళలు, కాంట్రాక్టు కార్మికులు 1,500 మంది, ఎంసిఎల్ శవల్స్ 2, ప్రైవేట్ శవల్స్ 22, ఎంసిఎల్ సర్ఫేస్ మైనర్ 1, ప్రైవేట్ సర్ఫేస్ మైనర్స్ 2, ఒక్కో షిఫ్ట్‌లో సర్ఫేస్ మైనర్ ఉత్పత్తి 13 వేల టన్నులని, రోజుకు 39,000 టన్నులని, కోల్ సీమ్ మందం 25%-%27 మీటర్లు, స్ట్రిప్పింగ్ రేషియో 1.2, ఒక్క టన్ను ఉత్పత్తి వ్యయం 550 అని, అమ్మకం ధర 1100 లని వివరించారు . ఇక అక్కడ ఎకో పార్క్ ను కూడా సందర్శనట్లు ప్రతినిధులు తెలిపారు పాత మైన్%-%4 ప్రాంగణంలో 40 కోట్ల వ్యయంతో నిర్మించిన చంద్రశేఖర్ ఆజాద్ ఎకో పార్క్ ను టూర్ సభ్యులు సందర్శించారు. ఇందులో అండర్‌గ్రౌండ్, ఓపెన్‌కాస్ట్ మైనింగ్‌లో ఉపయోగించే యంత్రాలను ప్రదర్శించారు. సందర్శకులు పాత గని లోనికి ప్రవేశించి, బొగ్గు తీసే విధానంపై ప్రత్యక్ష అవగాహన పొందే సౌకర్యం కూడా ఏర్పాటు చేశారని తెలిపారు . ఇక రాత్రి జరిగిన ముగింపు కార్యక్రమంలో ఎంసిఎల్ కార్పొరేట్ ముఖ్య అధికారి ఎన్ కే . మిశ్రా తో పాటు అధికారులు టూర్ ప్రతినిధులకు వీడ్కోలు పలికారు. ఈ సందర్భంగా ప్రతినిధి బృందం మాట్లాడుతూ, పర్యటనలో సహకరించిన ఎంసిఎల్ సంస్థకు ధన్యవాదాలు తెలిపారు. అలాగే తమను ఈ టూర్‌కు ఎంపిక చేసి పంపినందుకు ఐఎన్టీయూసీ సెక్రటరీ జనరల్, తెలంగాణ రాష్ట్ర మినిమం వేజెస్ అడ్వైజరీ బోర్డ్ చైర్మన్ బి. జనక్ ప్రసాద్ , సింగరేణి సంస్థ సిఎండి ఎన్. బలరాం కు ఐఎన్టీయూసీ ప్రతినిధులు కృతజ్ఞతలు తెలిపారు.

## ప్రధాని నరేంద్ర మోదీ 75వ పుట్టినరోజు వేడుకల్లో బాగంగా......

**రక్తదాన శిబిరాలు, స్వచ్ఛభారత్, మహిళా మోర్చా ఆధ్వర్యంలో ముగ్గుల పోటీలు, మొక్కలు నాటే కార్యక్రమాలను నిర్వహించాలి**

**ఎంఎల్సి మల్క కొమురయ్య**







**మంచిర్యాల 10,సెప్టెంబర్ (ప్రజాజ్యోతి ):** ప్రధాని నరేంద్ర మోదీ 75వ పుట్టినరోజు వేడుకల్లో బాగంగా జిల్లాలో రక్తదాన శిబిరాలు, స్వచ్ఛభారత్, మహిళా మోర్చా ఆధ్వర్యంలో ముగ్గుల పోటీలు, మొక్కలు నాటే కార్యక్రమాలను నిర్వహించాలని ఎంఎల్సి మల్క కొమురయ్య పిలుపు నిచ్చారు .ప్రధాని నరేంద్ర మోదీ 75 వ పుట్టినరోజు వేడుకల్లో బాగంగా సెప్టెంబర్ 17 నుంచి అక్టోబర్ 2 వరకు రాష్ట్ర బిజెపి పార్టీ పిలుపు మేరకు సేవ పక్షం కార్యాశాల బిజెపి జిల్లా అధ్యక్షులు నగునూరి వెంకటేశ్వర్ గౌడ్ అధ్యక్షతన భుధవారం మండల అధ్యక్షులు మండల కన్వినర్ కో కన్వినర్లతో మంచిర్యాల జిల్లా కార్యాలయంలొ నిర్వహించారు . ఈ కార్యక్రమానికి ముఖ్య అతదిగా ఎంఎల్సి మల్క కొమురయ్య హాజరై కార్యక్రమ వివరాలు తెలిపారు . ఈ సందర్బంగా మాట్లాడుతూ, స్థానిక ఎన్నికలు దృష్టిలో పెట్టుకొని రాష్ట్ర పార్టీ పిలుపు మేరకు అన్ని మండలంలో, నియోజకవర్గంలొ ఈ కార్యక్రమాలు విజయవంతం చెయ్యాలన్నారు .మంచిర్యాల జిల్లా అధ్యక్షులు నగునూరి వెంకటేశ్వర్ గౌడ్ మాట్లాడుతూ, నరేంద్ర మోడీ 75వ పుట్టినరోజు వేడుకలు, పండిట్ దీన్ దయాల్ జయంతి సందర్భంగా గాంధీ జయంతి, లాల్ బహదూర్ శాస్త్రి జయంతి వేడుకలు మండల అధ్యక్షులు, మండల కన్వీనర్ కో కన్వీనర్లు అందరు పాల్గొని ఈ కార్యక్రమాలను విజయవంతం చేయాలని కోరారు. కాగా ఈ సందర్భంగా పలువురు బిజెపిలో చేరగా, వారికి బిజెపి జిల్లా అధ్యక్షులు వెంకటేశ్వర్ గౌడ్ కండువా కప్పి పార్టీలోకి ఆహ్వానించారు. ఈ కార్యక్రమంలో కార్యక్రమం జిల్లా కన్వీనర్ మంచిర్యాల బిజెపి జిల్లా ఉపాధ్యక్షులు పట్టి వెంకట కృష్ణ , జిల్లా ప్రధాన కార్యదర్శిలు దుర్గం అశోక్, కృష్ణమూర్తి వెంకటేశ్వరరావు కొయ్యాల ఎమాజీ ,అక్కల రమేష్ పెద్దపల్లి పురుషోత్తం, ముధం మల్లేష్, మల్లికార్జున్ , మండల అధ్యక్షులు, ప్రధాన కార్యదర్శిలు, కార్యక్రమం కన్వీనర్లు, తదితరులు పాల్గొన్నారు.

# భూమి కోసం, భుక్తి కోసం, విముక్తి కోసం పోరాడిన వీరవనిత చాకలి ఐలమ్మ





**జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్**

**మంచిర్యాల ప్రతినిధి సెప్టెంబర్ 10 ప్రజా జ్యోతి:**తెలంగాణ సాయుధ, భూ పోరాట ఉద్యమంలో కీలకపాత్ర పోషించి పెత్తందారుల అణిచివేతను ప్రశ్నించిన వీరవనిత చాకలి ఐలమ్మ అని జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్ అన్నారు. బుధవారం జిల్లాలోని నస్పూర్ లో గల సమీకృత జిల్లా కార్యాలయాల భవన సమావేశ మందిరంలో జిల్లా వెనుకబడిన తరగతుల అభివృద్ధి శాఖ ఆధ్వర్యంలో ఏర్పాటుచేసిన చాకలి ఐలమ్మ వర్ధంతి వేడుకలలో జిల్లా వెనుకబడిన తరగతుల అభివృద్ధి అధికారి పురుషోత్తం నాయక్, వివిధ శాఖల జిల్లా అధికారులు, వివిధ సంఘాల నాయకులతో కలిసి హాజరై ఐలమ్మ చిత్రపటానికి పూలమాల వేసి ఘనంగా నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ పెత్తందారుల అణచివేతను ప్రశ్నించిన వీరవనిత చాకలి ఐలమ్మ అందరికీ ఆదర్శంగా నిలిచారని అన్నారు. భూమి కోసం, భుక్తి కోసం, విముక్తి కోసం పోరాడిందని, సాగు చేసే వారికి భూమి కోసం ఉద్యమించిందని తెలిపారు. తెలంగాణ భూ పోరాటానికి నాంది పలికిన మొదటి వ్యక్తి చాకలి ఐలమ్మ అని తెలిపారు. నిరుపేదలకు ప్రభుత్వం అందిస్తున్న ఇందిరమ్మ ఇండ్లు అర్హులైన ప్రతి ఒక్కరికి అందించడం జరుగుతుందని, ప్రతి సోమవారం నిర్వహించే ప్రజావాణి కార్యక్రమంలో అన్ని శాఖల అధికారులు తప్పనిసరిగా హాజరవుతారని, ప్రజలు తమ సమస్యలపై దరఖాస్తు చేసుకుంటే సంబంధిత అధికారుల సమన్వయంతో పరిష్కరించే దిశగా చర్యలు తీసుకుంటామని తెలిపారు. రాజీవ్ ఆరోగ్య శ్రీ పథకం ద్వారా నిరుపేదలకు 10 లక్షల రూపాయల వరకు విలువైన వైద్య సేవలు అందించడం జరుగుతుందని తెలిపారు. పట్టుదల, ఏకాగ్రతతో పని చేస్తే సామాన్యుడు కూడా సమాజంలో ఉన్నత స్థాయికి ఎదిగి అందరికీ ఆదర్శంగా నిలువచ్చని అన్నారు. మహనీయుల ఆశయాలను కొనసాగిస్తూ ముందుకు సాగుదామని తెలిపారు. ఈ కార్యక్రమంలో సంబంధిత అధికారులు, వివిధ సంఘాల ప్రతినిధులు తదితరులు పాల్గొన్నారు.

# మంచిర్యాలలో శాంతిభద్రతలు అదుపుతప్పాయి

**ముఖ్యమంత్రి సీనియర్ జడ్జితో విచారణ జరిపించి నిజాలను నిగ్గుతెల్చాలి**

**మంచిర్యాల మాజీ ఎమ్మెల్యే నడిపెల్లి దివాకర్ రావు**



**మంచిర్యాల 10,సెప్టెంబర్ (ప్రజాజ్యోతి ):** మంచిర్యాలలో శాంతిభద్రతలు అదుపుతప్పాయని, కాంగ్రెస్ ప్రభుత్వం రాగానే ఇక్కడ దాడులు మొదలయ్యాయని మంచిర్యాల మాజీ ఎమ్మెల్యే నడిపెల్లి దివాకర్ రావు ఆరోపించారు. బుధవారం ఎల్ఐసి కాలనీలోని ఆయన నివాసంలో ఏర్పాటు చేసిన విలేఖల సమావేశంలో తాజాగా జరుగుతున్న సంఘటనలపై, విషయాలపై ఆరోపణలు చేశారు. తమ టిఆర్ఎస్ ప్రభుత్వం హయాంలో మంచిర్యాలలో ఎప్పుడు కూడా దాడులు జరగలేదని, ఇప్పుడు దాడులు జరుగుతున్నాయని, పోలీసులకు సమాచారం ఇచ్చిన పట్టించుకోవట్లేదని అన్నారు. నిన్నటి సంఘటనలో కాంగ్రెస్ నాయకులు ఎంతమంది పోలీస్ స్టేషన్లకు చొరబడ్డారో సీసీ కెమెరా వీడియోను పోలీసులు బయటపెట్టాలని, దాడులకు పాల్పడిన వారిని వెంటనే అదుపులోకి తీసుకొని కఠిన చర్యలు తీసుకోవాలని దివాకర్ రావు డిమాండ్ చేశారు. కాంగ్రెస్ ప్రభుత్వం వచ్చిన తర్వాత 24 నెలలుగా ఇక్కడ కాంగ్రెస్ నాయకుల పై ఒక్క కేసు కూడా పెట్టలేదని, ప్రభుత్వాలు వస్తాయి,పోతాయి కానీ పోలీసులు తమ విధిని నిర్వహించాలన్నారు. హైదరాబాద్ లో ఉన్న డిజి మంచిర్యాల పర్యటనకు వచ్చి ఇక్కడ ఏం జరుగుతుందో పరిశీలించాలని, ముఖ్యమంత్రి కూడా సీనియర్ జడ్జితో విచారణ జరిపించి నిజాలను నిగ్గుతేల్చాలని తప్పుడు కేసులు పెడుతున్నారని, తమ నాయకులు కార్యకర్తలపై జరుగుతున్న దాడులను ఆపాలని ఆయన విజ్ఞప్తి చేశారు. గంజాయి కేసుల విషయంలో తాను తన కుమారుడు ఎక్కడైనా ప్రమాణం చేస్తామన్నారు . ఇలాంటి దాడులు ఎప్పుడు జరగలేదని, ప్రజలకు న్యాయం జరిగేలా చూడాలని అన్నారు. మంచిర్యాల జిల్లాలో రౌడీయిజం పెరిగిపోయిందని టిఆర్ఎస్ నాయకులపై దాడులు అధికమయ్యాయి అని, మంగళవారం అర్ధరాత్రి మా టిఆర్ఎస్ నాయకులూ కాటంరాజు పై జరిగిన దాడిని తీవ్రంగా ఖండిస్తున్నామని బాధాకరమని అన్నారు. మంచిర్యాలలో జరుగుతున్న దాడులపై సిటింగ్ జడ్జిదిత విచారణ జరిపించాలని, గంజాయి కేసు పేరుతో దాడులు చేస్తున్నారని, రాజకీయ లాభం కోసం ఆరోపణలు మోపుతున్నారని ఆయన అన్నారు . పరిస్థితులు ఇలాగే కొనసాగితే ప్రజలు తిరగబడతారని అన్నారు. కాగా నస్పూర్ పోలీస్ స్టేషన్ లో కాంగ్రెస్ గుండాల చేతిలో దాడికి గుర్తై,తీవ్రంగా గాయపడి మంచిర్యాల ప్రభుత్వ ఆసుపత్రి లో చికిత్స తీసుకుంటున్న కాటం రాజు ను పరామర్శించి, ఆరోగ్య పరిస్థితి డాక్టర్ ని అడిగి తెలుసుకొని, మెరుగైన వైద్యం అందించాలని డాక్టర్ కు మంచిర్యాల మాజీ ఎమ్మెల్యే నడిపెల్లి దివాకర్ రావు సూచించారు .దాడుల నేపథ్యం వివరాల లోకి వెళితే ...

మంగళవారం రాత్రి ఏం జరిగింది....

ఓ ఫ్లెక్సీ వివాదంలో మంచిర్యాల కార్పొరేషన్ పరిధి నస్పూర్ లో కాంగ్రెస్, బీఆర్ఎస్ నాయకుల మధ్య ఘర్షణ చోటు చేసుకున్నదని తెలిసింది . బోనాల జాతర సందర్భంగా టిఆర్ఎస్ నాయకుడు మున్సిపాలిటీ 21 వార్డు మాజీ కౌన్సిలర్ బీర సత్యనారాయణ ఏర్పాటు చేసిన ఫ్లెక్సీని కాంగ్రెస్ నాయకు లు చింపివేయడంతో ఉద్రిక్తత నెలకొంది. బెర సత్యనారాయణ ఏర్పాటు చేసిన ఫ్లెక్సీ పక్కనే కాంగ్రెస్ పార్టీ ఫ్లెక్సీ కూడా ఉంది. కొందరు కాంగ్రెస్ నాయకులు సత్యనారాయణ ఏర్పాటుచేసిన ఫ్లెక్సీని స్వయంగా తొలగించడం తో ఈ వ్యవహారం కాస్త కాంగ్రెస్, టీఆర్ఎస్ నాయకుల మధ్య ఘర్షణకు దారితీసింది. తమ ఫ్లెక్సీ తొలగించిన విషయం తెలుసుకున్న బిఆర్ఎస్ నాయకులు బేర సత్యనారాయణ, కాటంరాజు, ప్రశాంత్ తో పాటు మరికొందరు టిఆర్ఎస్ నాయకులు సంఘటన స్థలాన్ని చేరుకొని ప్రశ్నించడం తో ఇరు వర్గాల మధ్య వాగ్వాదం జరిగి ఈ అంశం పోలీస్ స్టేషన్ కు చేరింది. అక్కడ కాంగ్రెస్,బిఆరేస్ పార్టీల వారు దాడులు చేసుకోగా పోలీసలు జోక్యం చేసుకొని వారిని చెదరగొట్టారు. బిఆరేస్ పార్టీ నాయకుల్లో కాటంరాజు తీవ్రంగా గాయపడగ, సత్యనారాయణకు గాయాలయ్యాయి. గాయపడిన టిఆర్ఎస్ నాయకుల ను దివాకర్ రావు పరామర్శించారు. టిఆర్ఎస్ ఫ్లెక్సీలను అక్రమంగా కాంగ్రెస్ పార్టీ నాయకులు తొలగించారని, దాన్ని అడ్డుకున్నందుకు తమ పార్టీ నాయకుల పై దాడి చేయడం సమంజసం కాదన్నారు. ప్రజాస్వామ్యంలో ప్రతి ఒక్కరికి హక్కులు ఉన్నాయని వాటిని ప్రభుత్వం కాపాడాలన్నారు.

## మండల స్థాయి ఉత్తమ ఉపాధ్యాయులకు సన్మానం.



**జన్నారం,సెప్టెంబర్10(ప్రజాజ్యోతి)**రాష్ట్ర ప్రభుత్వ ఆదేశానుసారం మండల స్థాయిలో 12 మంది ఉత్తమ ఉపాధ్యాయులను ఎంపిక చేసినట్లు మండల విద్యాధికారి విజయకుమార్ తెలిపారు. బుధవారం రోజున మండల కేంద్రంలోని బాలుర ఉన్నత పాఠశాలలో ఉత్తమ ఉపాధ్యాయులుగా ఎన్నికైన 12 మందిని సన్మానం చేశారు.ఈ సందర్భంగా ఎంఈవో విజయ్ కుమార్ మాట్లాడుతూ సేవా కాలం, వృత్తిపట్ల నిబద్ధత, అంకితభావం వీటన్నిటినీ పరిగణలోకి తీసుకొని మండలంలోని పలు ప్రభుత్వ పాఠశాలలకు చెందిన ఉపాధ్యాయులు మురళీధర్, ప్రకాష్ నాయక్, పద్మజ, అంజన్న, గంగన్న, కవిత కుమారి, సరళ, భద్రం, నరసయ్య, పద్మశ్రీ, లక్ష్మయ్య లను ఎంపిక చేసి సన్మానించినట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో కిష్టాపూర్ కాంప్లెక్స్ ప్రధానోపాధ్యాయుడు రాజన్న, రాష్ట్ర ఉత్తమ ఉపాధ్యాయ అవార్డు గ్రహీత దాముఖ కమలాకర్, గర్ల్స్ హైస్కూల్ ప్రధానోపాధ్యాయుడు గొల్ల రామన్న, ఎస్సీ ఎస్టీయూ మండల అధ్యక్షుడు తుంగూరి గోపాల్ వివిధ పాఠశాలల ఉపాధ్యాయులు తదితరులు పాల్గొన్నారు

## పుష్కర ఘాట్లను పరిశీలించిన మండలాధికారులు.



**జన్నారం,సెప్టెంబర్10(ప్రజాజ్యోతి)**జన్నారం మండలంలోని రాంపూర్,బాదంపెల్లి,చింతగూడ గ్రామాలలో గల పుష్కర ఘాట్లను బుధవారం రోజున తహశీల్దార్ రాజా మనోహర్ రెడ్డి,ఎంపీడీఓ ఉమర్ షరీఫ్ లు పరిశీలించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ2007 సంవత్సరం లో నిర్వహించే పుష్కరాల కోసం పుష్కర ఘాట్లను పరిశీలించామని తెలిపారు. పుష్కరాల సందర్భంగా గోదావరి నదిలో పుష్కర స్నానం చేయడానికి వచ్చే ప్రజలకు ఎలాంటి అసౌకర్యం కలవకుండా గోదావరి నది తీరంలో సౌకర్యాల కల్పన దిశగా పుష్కర ఘాట్ల వద్ద పరిస్థితులను పరిశించినట్లు తెలిపారు.ఈ కార్యక్రమంలో ఆయా గ్రామాల పంచాయతీ కార్యదర్శులు,మాజీ సర్పంచ్ లు,స్థానిక నాయకులు పాల్గొన్నారు

## ఖేలో ఇండియా బాక్సింగ్ శిక్షణ కేంద్రంలోకి ప్రవేశాలు



**మంచిర్యాల 10,సెప్టెంబర్ (ప్రజాజ్యోతి ):** మంచిర్యాల జిల్లా ఖేలో ఇండియా బాక్సింగ్ శిక్షణ కేంద్రంలో కొత్త ప్రవేశాలను ఆహావనించారు 10 సంవత్సరాల నుంచి 20 సంవత్సరాల లోపు బాల, బాలికలు బాక్సింగ్ శిక్షణ పై ఆసక్తి ఉన్నవారు ఎవరైనా బాక్సింగ్ లో చేరవచ్చని మంచిర్యాల జిల్లా యువజన క్రీడల అధికారి గుర్రాల.హనుమంత రెడ్డి భుధవారం ఒక ప్రకటనలో తెలిపారు. ఇతర పూర్తి వివరాలకు ఖేలో ఇండియా బాక్సింగ్ కోచ్ సిహెచ్.రాజేష్ చరవాణి నమ్బార్ ద్వారా 9963539234 లో సంప్రదించాలన్నారు.

## ప్రజల సౌకర్యార్థం పుష్కర ఘాట్లు ఏర్పాటు చేయాలి.

**-జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్**



లక్షెట్టిపేట సెప్టెంబర్ 10,(ప్రజాజ్యోతి): 2027 సంవత్సరంలో జరుగనున్న గోదావరి పుష్కరాలను పురస్కరించుకొని ప్రజల సౌకర్యార్థం పుష్కర ఘాట్లను పరిశీలిస్తున్నామని జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్ అన్నారు. బుధవారం మండల కేంద్రంలో గల గోదావరి పుష్కర ఘాట్ ను మండల తహసిల్దార్ దిలీప్ కుమార్, మున్సిపల్ కమిషనర్ విజయ్ కుమార్ లతో కలిసి పరిశీలించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ ప్రజలకు ఎలాంటి అసౌకర్యం కలగకుండా గోదావరి నది తీరంలో సౌకర్యాల కల్పన దిశగా పుష్కర ఘాట్ల వద్ద పరిస్థితులను పరిశీలించడం జరుగుతుందని తెలిపారు. గత పుష్కరాలలో గోదావరి నదిలో పుష్కర స్నానం చేసిన భక్తుల సంఖ్య, భక్తుల సౌకర్యార్థం ఏర్పాటు చేసిన స్టాళ్లు, త్రాగునీరు, తాత్కాలిక గదులు, వాహనాల పార్కింగ్ ఇతర ఏర్పాట్ల వివరాలు అధికారులను అడిగి తెలుసుకున్నారు. ప్రభుత్వ ఆదేశాల మేరకు చర్యలు తీసుకోవడం జరుగుతుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో సంబంధిత అధికారులు తదితరులు పాల్గొన్నారు.

## చాకలి ఐలమ్మ పోరాటం భవిష్యత్ తరాలకు స్ఫూర్తిదాయకం

**రామకృష్ణాపూర్, సెప్టెంబర్ 10(ప్రజాజ్యోతి):**

చాకలి ఐలమ్మ పోరాటం భవిష్యత్ తరాలకు స్ఫూర్తిదాయకమని రజక సంఘం అధ్యక్షులు నడిగోట తిరుపతి అన్నారు. బుధవారం రామకృష్ణాపూర్ పట్టణంలో బిజోన్ లో చాకలి ఐలమ్మ 40వ వర్ధంతి కార్యక్రమాన్ని రజక సంఘం ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. ముందుగా చాకలి ఐలమ్మ విగ్రహానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా అధ్యక్షులు నడిగోట తిరుపతి మాట్లాడుతూ దున్నేవాడికే భూమి కావాలని, వెట్టిచాకిరి నుంచి పేదలకు విముక్తి కల్పించాలని నినదించిన వీరనారి చాకలి ఐలమ్మ అని, నాటి నిజాం నిరంకుశ పాలనపై తిరుగుబాటు చేసి ప్రజలను ఉద్యమంలోకి తీసుకొచ్చిన ఐలమ్మ సాయుధ రైతాంగ పోరాటంలో వీరోచితంగా పోరాడిందన్నారు.నేటి యువత ఐలమ్మ స్ఫూర్తిని ఆచరణలో పెట్టుకోవాలని అన్నారు. ఈ కార్యక్రమంలో బీజోన్ రజక సంఘం అధ్యక్షుడు నడిగట తిరుపతి, గౌరవ అధ్యక్షులు మడికంట రాజయ్య, మహిళా అధ్యక్షురాలు జలిగం రాజేశ్వరి, ఆఫీస్ ఇంచార్జ్ గామలపాటి రాంబాబు, కోశాధికారి కంచర్ల శ్రీనివాస్, కార్యదర్శి నడిగోట నాగరాజు, ప్రధాన కార్యదర్శి కనకయ్య, సమ్మయ్య, రజక సంఘం పెద్దమనుషులు, సభ్యులు, మహిళలు తదితరులు పాల్గొన్నారు.